కీర్తనలు

# సదాశివ ప్రభాత సేవ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# పరిచయము

లోకములో కొందరికి కొన్ని విభూతు లుండును. ఈ విభూతి సదాశివ సేవాత్మకము. ఈ శివుడు సదాశివుఁడు. కావుననే ఈవిధమైన విభూతి కేవల పూర్వ జన్మ సుకృత పరిపాకము చేత మాత్రమే లభ్యమగుననఁ. అట్టి సుకృతులు సహజకవి, వాయులీన విద్యా భూషణులు. తొలి వారు శ్రీ పాతూరి రాధాకృష్ణమూర్తి గారు మలివారు నిరాఘాటం శ్రీరామకృష్ణ శాస్త్రి గారు.

మానవుడు జన్మించినది మొదలు మరణించు వరకును ఏదో విధముగా ఆకలిఁ దీర్చు కొనుటకై ప్రయత్నించుచునే యుండును. అది సర్వ సామాన్యము. దానిని సంపూర్ణముగా మానవత అనలేము.

భారత జాతిలో ఒక విశిష్టత ఉన్నది. అది సుకృతులై పరమును చింతించుట. దానిని భగవత్పరముగా, తత్స్వరూపముగా భావనచేయుట. ఇట్లు చేయువారు చాల కొద్దిమంది. ఈ నిర్మాతలు ఈ కోవలోనివారు.

శివతత్త్వమునకు ఈ జంటకవులు రూపకల్పనముచేసి మహారాజ మర్యాదలను భక్తితో తీర్చినారు. మంత్రసమ్మేళనమున మధురగానముతోనే వీరి కవిత సాగినది. వారు పొందిన సదాశివ సేవాన భూతి భక్తలోకమునకు సేవావిభూతియైనది.

మోక్షసాధన సామగ్రిలో భక్తియే గరీయసి. ఆ భక్తిని అక్షర రూపమున మలచి, రాగతాళ సమ్మేళన చేసి తన్మయులై వారుగానము చేయునపుడు దర్శించినవారు నాస్తికతను సహించరు. ఇరువురు ఆర్ద్ర హృదయులు. ఇరువురు సరస్త సంగీత సాహితీ ప్రియులు ప్రవీణులును. కావుననే పూర్వకవి కృతములైన స్తుతులను ఉచితముగా గ్రంథమున పొదిగి, తదనుగుణమైన రచన కావించి సేవించినారు.

భావానుగుణములైన రాగ తాళ సంపుటితో వెలయించిన ఈ కావ్యము సహృదయులకు భక్తలోకమునకు కంఠాభరణము కాగలదు. నిష్కల్మషమైన భక్తి, నిష్కృష్టమైన సేవ, నిరుపమానమగు ఆర్తి, నిరతిశయమైన మాధుర్యముల ఈ భక్తి కావ్యము తెలుగు నాట ఇంటింట వెలసి, ఉత్తమ భక్తిని ప్రసాదించునని నా విశ్వాసము.

ఈ కృతి కన్యను శ్రీశైల మల్లికార్జునస్వామివారి పాదపద్మముల నర్పించి ఈ కవులు వారి జన్మములకు చారితార్థ్యమును సంపాదించుకొనిరి.

కోగంటి సీతారామాచార్యులు

# పీఠిక

"సహజకవి" శ్రీ పాతూరి రాధాకృష్ణమూర్తి, "వాయులీన విద్యాభూషణ" శ్రీ నిరాఘాటం శ్రీరామకృష్ణశాస్త్రి గార్లకు;

మీరు స్వయంగా అందజేసిన పుస్తకము నన్ను సంతోషభరితునిగాఁ జేసినది. దానినిఁ గూర్చిన నామాటకూడా మీభక్తికావ్య సూత్రమున పుష్పమువలె సమర్పించుకొంటాను.

ఈ కావ్యమున మూడుసుమగుచ్ఛము లున్నవి. శ్రీసదాశివ ప్రభాత సేవ, శ్రీసదాశివ ప్రభుత్వసేవ, శ్రీసదాశివ ఏకాంతసేవ అనునవి. ఒక్కొక్క గుచ్ఛము అనేక గేయకుసుమములతో మనోహరముగా నున్నది.

నామసంకీర్తనము అనఁగనే పూర్వమీమాంసకులు "బ్రహ్మచర్యాద్యాశ్రమిణులకు వేదాధ్యయనావశ్యకత కలదు. కాని నామకీర్తనావిధానం లేదే? అంటూ ఏవో పూర్వపక్షములు లేవదీయువారు లేకపోలేదు. వారి సంకీర్తనమును ఎవరికో అనధికారుల కొరకు తెమ్మందురు. సంకీర్తనమును పురాణములు సమర్థించినను వా రర్థింపరు. 'యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం' అనఁగా నామస్మృతితో తపస్సుపూజ మొదలైన వాటియందు కలుగు లోపము కూడ శమించి పరిపూర్ణత కలుగుతుందని తాత్పర్యంకదా! అంటే అదొక సామాన్య ధర్మం అంటారు." మీరు ఎవరిసిద్ధాంతము విశ్వసనీయమో చెప్పండి అన్నచో శంకర భగవత్పాదులు చెప్పినదే అని సంప్రదాయజ్ఞు లందురు. అగుచో 'సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతే రశ్వవత్' అను నధికరణము ననుసరించి వివిదిషులకు బహిరంగ సాధనముగ యజ్ఞయాగాదికములను, అంతరంగ సాధనములుగా శ్రవణాదికములను తెల్పిన భగవత్పాదులు సుస్పష్టముగ నామసహస్రభాష్యమున 'అస్య జానంతో నామ చిద్వివక్తన మహస్తే విష్ణోః' అను శ్రుతి నుదహరించి ఈశ్రుతిచే జ్ఞానప్రాప్తికి నామకీర్తనము ముఖ్యసాధనముగ విధింపబడుచున్న'దని పల్కిరి కదా! మరియు "శ్రద్ధావాన్ భజతే యో మాం, 'భజంత్యనన్యమనసః,' సతతం కీర్తయంతో మాం" ఇత్యాది వాక్యములు భగవత్ప్రబోధితములు ప్రమాణములు కదా! ఇక పరమప్రమాణములగు శ్రుతులు 'నామ ఉపాస్వ,'(ఛాందో

7-4-1) 'నామాని తే శతక్రతో విశ్వాభిర్గీర్భిరీమహే' అథ 20-19-8; 'ప్రనామహే చారుదేవస్యనామ' ఋ, 1-24-1, యస్య నామమహద్యశః (యజు, 32-3,) 'సదా తే నామస్వయశోవివక్మి' (సామ20-3-4-2) ఇత్యాదికములు నామస్మరణమును సంకీర్తనమును వేదవిహితకర్తవ్యముగా భక్తిమతము స్వీకరించినది పురాణములన్నియు ఈ విషయమునే బలపరచినవి శ్రీ భగవన్నామ బోధేంద్రసరస్వతీయతీంద్రులు రచించిన శ్రీభగవన్నామామృత రసోదయము ఆరుసముల్లాసములతో భక్తిసిద్ధాంతము చేయుచున్నది ఆరవ సముల్లాసమునందు శ్రీ కంచికామకోటిపీఠాధిపతులు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీపాదులు భగవన్నామామృత రసోదయగ్రంథమును గూర్చి "శ్రీభగవన్నామ సంకీర్తనేన సర్వేశ్వరారాధనం నిఖిలపురుషార్థసాధనతయా శ్రుత్యాదిప్రమాణప్రసిద్ధం —— జ్ఞానద్వారా పరమపురుషార్థప్రదం చ ప్రకాశయంతం 'నామామృత రసోదయాఖ్యం నిబంధ మణి మన్వగృహ్ణాన్ —— బోధేంద్రయతీంద్రాః —— అబోధ్యాపరిచ్ఛిన్న బ్రహ్మానందావిర్భావనిరూపణేన అన్వర్థనామధేయస్య —— షష్ఠసముల్లాసోముద్రాపితస్సన్ —— భక్తలోకానాం పురత ఉపహ్రియతే' ఇతి మోముద్యామహే" అనినిర్వచించిరి. ఇక ప్రస్తుతమును విచారింతము. శ్రీరాధాకృష్ణమూర్తి శ్రీరామకృష్ణ శాస్త్రిగార్ల రచన గేయప్రాముఖ్యము కలది. అంత్యప్రాసలన్న వీరికి మిక్కిలిమక్కువ; ఇందలిశ్లోకములు శంకరాచార్యాదిమహాపురుషోక్తములై పఠనీయములుగా భాసిల్లుచున్నవి

సంకీర్తనములో —— గుణోద్దామ —— పావననామ —— చిత్తధామా —— లోకభీమా, ఇత్యాది శబ్దాలంకారములతో కావ్యము శ్రావ్యమగుచున్నది, సర్వజనసంతోషకరముగ వ్యావహారికభాషయే ఈ కావ్యమునకు శోభగూర్చెను.

## విశేషము

శ్రీసనాతన భాగవత భక్త సమాజము షుమారు సం॥ 45 ల క్రిందట ఏర్పడి మూడుమాసములకొకపర్యాయము భక్తిప్రబోధము చేయునుద్దేశ్యముతో కృష్ణా గుంటూరుమండలములలో సమావేశమగుటజరుగుచున్నది. ఇది

మూఁడుదినముల కార్యక్రమము, వేదపారాయణము, ఉపన్యాసములు, గానసభలు, (సంగీతకా) "కథాగాన" ములు, భజనములు, జరుగుచుండును. ప్రభాతసేవ ముఖ్యముగా జరుగుటతో కార్యక్రమ మారంభింపఁబడును. ఈ విషయమున కార్యదర్శిగాఁ జేసి నెన్నికఁగని సమాజాభివృద్ధికి మిక్కిలి కృషి సల్పిన కీర్తి శే॥ ములుకుట్ల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు బహుప్రశంస నీయులు. వారు శ్రీతూము నరసింహ దాసు మొదలగు మహాభక్త వాగ్గేయ కారుల రచనలతో ప్రభాతసేవకు అనుకూలముగా సంక్షిప్తి చేసిననిబంధము ఇప్పటివరకు అనేక సాప్తాహికాది కార్యక్రమములలో ఉపయుక్తముగా నున్నది ఇటీవల శ్రీరఘురర దాసు (అవధూతేంద్రస్వామి) వారు అనేక భక్తరచిత గేయములతో సంకలితమైన గ్రంథమును ప్రకటించిరి. ఇంక కొందరో ఇట్లు శ్రీరామప్రభాతసేవావిధానముతో బహుంజనోపకృతిఁ జేసిరి. ఇప్పుడు ఈసమాజకవి, శ్రీరామకృష్ణశాస్త్రి మున్నొక్కతరి శ్రీశైలేశు దర్శించి తనకు కలిగిన భక్త్యావేశముతో శ్రీసదాశివ ప్రభాతసేవోపయుక్త గేయములు రచించి శివభక్తులకుగల లోపమును దీర్చిరి, శ్రీ రాధాకృష్ణమూర్తి తన సహజకవితకు వన్నెతెచ్చుకొనిరి వీరు "శివానుభూతి" (శతకము) మొదలైనవి మున్ను రచించి మన్ననఁబొందిరి.

## రచనా విధానము

గేయరచనలు సామాన్యముగా మూఁడు విధములుగాఁ గన్పట్టుచున్నవి 1 తాళావృత్తమునకు సరియగు అక్షరములుగల గేయములు, 2 తాళావృత్తములో సరిపుచ్చుకొనుటకువీలగు అక్షరములు కలగేయములు 3 విలంబ దృత గతులతో సరిపుచ్చుకొనదగు విరుపులు కలగేయములు. ఈ మూఁడు విధములలో రెండవ విధానమునకు చెందినవి గాయకునకును, శ్రోతకును ఆనందముఁగలిగించును. భక్తి గేయములుఇట్లుండుట సామాన్యము సహజ కవిగాను శబ్దాలంకృతులతో గేయములకు మెఱుఁగుచూపిరి, మొదటి విధానము ఎవరైనను తమంతఁదామే చదువుకొనుటకు సాధ్యము మూఁడవవిధానము వాక్యముల అనుకూల్యమున్నచో గాయకుని గాన చాతుర్యము వెల్లడించునదిగనుండును. "సమస్తకార్యముల్ కావలెనన్న దె వకృపకావలె" ననిపిన్నవ్రాసినట్లు ఈ సమాజకవి రచనలు దైవకృపతో సే

సాగుచుండును, వీరు సంధ్యాసమయనటుని చూచినట్లుగనే "— తరణి పశ్చిమాంబుధిఁ గ్రుంకుతరుణమందు తాండవ మొనర్చ గలసిన తనువునకిదె సార నీహార ఘనసార చందన," మని చందనచర్చ చేయఁగలిగినారు ఇది భావుకత. కొన్ని గేయములు పూర్వకవి గేయ భావములతో బంధుత్వము కలిపినను పునఃపునఃపాఠ్యములుగ నుండుట "పాలింపు మని చెప్పవే పార్వతీమాతా," ఇత్యాదులుదాహరణము. ఐదుపదిచేసిమరలఅంజలించుట (78 పేజీ)పరమేశునియందు అనన్యభక్తినే వెల్లడించునట్లుండును. మొత్తముగ ఈకావ్యముఇంటింట గానముచేసికొన దగినదనుటలో సంశయములేదు, వీరికి ఆయురారోగ్యభాగ్యములు పరమేశుడు నిత్యమొసగి బ్రోచు గాత.

ఇట్లు

సుకవి పండిత హరికథక హంస

పాతూరి మధుసూదన రావు (శాస్త్రి)

భట్టిప్రోలు

ది 22—5—1963

## శ్రీ శివాభ్యాం నమః

# శ్రీ సదాశివ ప్రభాతసేవ

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥

ధ్యానమూలం గురోర్మూర్తిః పూజామూలం గురోఃపదమ్
మంత్రమూలం గురోర్వాక్యం మోక్షమూలం గురోఃకృపా॥

అగజాననపద్మార్కం గజానన మహర్నిశమ్
అనేక దంతం భక్తానా మేకదంత ముపాస్మహే ॥

గళద్దాన గండం, మిళద్భృంగ చండం
చలచ్చారుతుండం, జగత్త్రాణ శౌండం
కనద్దంతకాండం, విపద్భంగ చండం
శివప్రేమపిండం, భజేవక్రతుండం ॥

శరదిందువికాస మందహాసాం
స్ఫురదిందీవర లోచనాభిరామామ్
అరవిందసమాన సుందరాస్యా
మరవిందాసన సుందరీ ముపాసే ॥

నారాయణసమారంభాం శంకరాచార్యమధ్యమామ్
అస్మదాచార్యపర్యంతాం వందేగురుపరంపరామ్ ॥

నారాయణం పద్మభవం వశిష్ఠం
శక్తించ తత్పుత్ర పరాశరంచ
వ్యాసం శుకంగౌడపదం మహాంతం
గోవింద యోగీంద్ర మథాస్య శిష్యం
శ్రీ శంకరాచార్య మథాస్య పద్మ
పాదంచ హస్తామలకంచ శిష్యం
తం తోటకం వార్తికకార మన్యా
నస్మద్గురూ స్సంతత మానతోఽస్మి.

భగవన్నామ సామ్రాజ్య లక్ష్మీ సర్వస్వ విగ్రహమ్
శ్రీ మద్బోధేంద్ర యోగీంద్ర దేశికేంద్ర ముపాస్మహే ॥

యస్యస్మరణ మాత్రేణ నామభక్తిః ప్రజాయతే
తం నమామి యతిశ్రేష్టం బోధేంద్రం జగతాం గురుమ్.

నామసామ్రాజ్య రూపాణాం బోధేంద్రం శ్రీధరాత్మకమ్
ప్రణామం యే ప్రకుర్వంతి తేషామపి నమోనమః

ఉల్లమలరఁగ విచ్చేసి రెల్లసురలు
కొల్లలుగ నిన్ను సేవింపఁ గూర్మిమీఱ
సిద్ధి బుద్ధులతోఁ గడు ముద్దుఁగొలువ
మేలుకో విఘ్నరాజ! మమ్మేలు కొనఁగ

కీర్తన 1 భూపాల రాగం మిశ్రచాపుతాళము

పల్లవి॥ మేలుకో గజరాజ వదనా! మేలుకో రజతాద్రి సదనా!
మేలుకో శివనందనా! మమ్మేలుకొనుమయ్యా!॥మేలుకో॥

అ. ను. పల్లవి శూలహస్తులునౌచు ప్రమథులు
చాల భక్తి భజింప వచ్చిరి
ఫాలచంద్ర! ప్రభాతమాయెను
మేలుకొనుమయ్యా! ॥మేలుకో॥

1 చరణం॥ వనజ సంభవుఁడాది నిర్జర
వరులు సైతము తొలుత ననయము
మన మలర భజియించు త్రిభువన
వినుత! మేల్కొనుమా! ॥మేలుకో॥

2 చరణం॥ బాలసూర్యుఁడు తూర్పుదెసఁ గిర
ణాల భాసిలుచుండె, జాలమి
కేల, "రాధాకృష్ణ" సన్నుత!
మేలుకొనుమయ్యా! ॥మేలుకో॥

శ్రీవిద్యాం శివవామభాగనిలయాం హ్రీంకారమంత్రోజ్జ్వలాం
శ్రీచక్రాంకితబిందుమధ్యవసతీం శ్రీమజ్జగన్మోహినీమ్
శ్రీమత్ షణ్ముఖవిఘ్నరాజజననీం శ్రీమత్సభానాయికాం
మీనాక్షీం ప్రణతోఽస్మి సంతత మహం కారుణ్యవారాంనిధిమ్

నానాయోగిమునీంద్రహృత్సువసతీం నానార్థసిద్ధిప్రదాం
నానాపుష్పవిరాజితాంఘ్రియుగళాం నారాయణేనార్చితాం
నాదబ్రహ్మమయీం పరాత్పరతరాం నానార్థతత్త్వాత్మికాం
మీనాక్షీం ప్రణతోఽస్మి సంతతమహం కారుణ్యవారాంనిధిమ్

శ్రీమత్సుందరనాయకీం భవహరాం జ్ఞానప్రదాం నిర్మలాం
శ్యామాంబాం కమలాసనార్చితపదాం నారాయణస్యానుజాం
వీణావేణుమృదంగవాద్యరసికాం నానావిధాడంబరాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతతమహం కారుణ్యవారాంనిధిం
ఉత్తిష్ఠోత్తిష్ఠ నగజే ఉత్తిష్ఠ జగదీశ్వరి
ఉత్తిష్ఠ శంభుదయితే కర్తవ్యం భక్తరక్షణం

భక్తజనులెల్లవచ్చి రాసక్తి నిటకు
తావక పదాంబుజార్చసేవా విశేష
తత్పరులునోచు భగవతీ! తడవికేల
మేలుకొనుమమ్మ తల్లి మమ్మేలుకొనఁగ

కీర్తన 2 భూపాలరాగం ఖండచాపుతాళం

పల్లవి॥ మేలుకోవమ్మ! మ, మ్మేలుకోవమ్మ!

అ. పల్లవి॥ మేలైన శ్రీహిమాచలసుతా! మీనాక్షి! ॥మేలుకో॥

చరణం॥ బాలప్రభాకరుఁడు ప్రాగ్దిశను భాసిల్లె
వేళాయె మాతల్లి మేలుకో!

హె॥ కేల దర్పణ మూని లీలఁ బరమేశ్వరుని
మేలుకొలుపఁగ నిదుర మేలుకో ॥మేలుకో॥

చర॥ నందిభృంగీశులింపొందఁగొల్వఁగ
మహానందమున వచ్చిరిఁక ॥మేలుకో॥

హె॥ బృందారకసనకసనందనాద్యఖిలముని
బృందమ్ముకనవచ్చె మేలుకో ॥మేలుకో॥

చర॥ లోకములజీవతతి లోశక్తివై వెలుఁగు
లోకేశ్వరీ నిదుర మేలుకో

హె॥ ప్రాకటమ్ముగనిలను పలునామముల వెలయు
పాకారి వినుత పద! మేలుకో ॥మేలుకో॥

చర॥ ప్రేమఁగని భక్తజన కామితార్థములొసఁగ
కామేశ్వరీ! నిదుర మేలుకో

హె॥ నేమమొప్పఁగ నిన్ను వేమరు భజించు శ్రీ
రామకృష్ణునిఁబ్రోవ మేలుకో ॥మేలుకో॥

ఉత్తిష్ఠోత్తిష్ఠ గౌరీశ! ఉత్తిష్ఠ వృషభధ్వజ
ఉత్తిష్ఠ చిన్మయాకార! త్రైలోక్యం మంగళం కురు.
గౌరీనాథ! మహాదేవ! పూర్వాసంధ్యాప్రవర్తతే
ఉత్తిష్ఠ సర్వలోకేశ! కర్తవ్యం భక్తరక్షణమ్

## సుప్రభాతమ్

శ్రీ మాధవాది సురవంద్య! విధీంద్రవంద్య
గౌరీసనాథ కరుణాకర! వామదేవ
లోకైకరక్షక పరాత్పర! శూలపాణే
కైలాసశేఖరవిభో! తవ సుప్రభాతమ్.

కందర్పసంహార శుభంకర! మంగళాంగ
కళ్యాణదాయక మహేశ్వర! భూతనాథ
శ్రీ మల్లికార్జున సదాశివ! పార్వతీశ
కైలాసశేఖరవిభో! తవ సుప్రభాతమ్.

నాగేంద్రభూషణ నిరీహిత! నిర్వికార
నిర్మాయ నిశ్చల నిరర్గళ! నాగభేదిన్
నారాయణీప్రియ నతేష్టద! నిర్మలాత్మన్
కైలాసశేఖరవిభో తవ సుప్రభాతమ్

నందీశవాహ! గిరిజాహృదయాబ్జ భృంగ
ఫాలాగ్నిహోత్ర! రజనీచరలోకనాథ
మౌనీంద్ర హృత్కమలవాస! కవీంద్రవంద్య
కైలాసశేఖరవిభో! తవ సుప్రభాతమ్ ॥

ఆనందయంతి కలగీత రవై ర్విహంగాః
ఆయాతి మంద పవనో మలయావతీర్ణః
ఇచ్ఛంతి సర్వ విబుధా భవదీయసేవాం
శ్రీమల్లికార్జున విభో! తవ సుప్రభాతమ్

గౌరీవచోఽమృత తరంగ మహాభిషేక
సంఫుల్ల హృన్నలిన! శర్వ! గిరీశ! దేవ
త్వాంసేవితుం సురవరా విబుధాఽభియాతాః
కైలాస శేఖర విభో! తవ సుప్రభాతమ్

శ్రీశైలవాస! గిరిజా హృదయాంబుజాత
బాలార్క! చంద్రధర! శంకర! నాగభూష!
భాస్వా నుదేతి పరిపాలయ భక్తలోకం
శ్రీశైల శేఖర విభో! తవ సుప్రభాతమ్

బ్రహ్మా మురారి స్త్రిపురాంతకారి
భాను శ్శశీ భూమిసుతో బుధశ్చ

గురుశ్చ శుక్రః శని రాహు కేతవః
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్

పృథ్వీ సగంధా సరసా స్తథాఽపః
స్పర్శీచవాయు ర్జ్వలితంచ తేజః
నభస్స శబ్దం మహతా సహైవ
కుర్వంతు సర్వే మమ సుప్రభాతం.

భృగుర్వశిష్ఠః ఋషిరంగిరాశ్చ
మనుః పులస్త్యః పులహాశ్చ గౌతమః
రైభ్యో మరీచిశ్చ్యవనశ్చ దక్షః
కుర్వంతు సర్వే మమ సుప్రభాతం

సనత్కుమార స్సనకస్సనందనః
సనాతనోఽప్యాసురి పింగళౌచ
సప్తస్వరా స్సప్తరసాతలాని
కుర్వంతు సర్వే మమ సుప్రభాతం

సప్తార్ణవాః సప్తకులాచలాశ్చ
సప్తర్షయో ద్వీపవనాని సప్త
భూరాది కృత్వా భువనాని సప్త
కుర్వంతు సర్వే మమ సుప్రభాతం

ఇత్థం ప్రభాతే పరమం పవిత్రం
పఠంత్స్మరేద్యః శ్రుణుయాచ్చ తద్వత్
దుస్స్వప్న నాశా స్త్విహ సుప్రభాతం
భవేచ్చ నిత్యం భగవత్ప్రసాదాత్

శైలాత్మజాత హృల్లోల! భక్తజనాను
కూల! త్రిభువనపాల! మేలుకొనుమ
పద్మసంభవసుర ప్రముఖాది నిర్జర
పాల! సద్గుణజాల! మేలుకొనుమ
గర్వితాఽఖిల పూర్వ గీర్వాణ సంహార
ఫాలాగ్ని లోచన! మేలుకొనుమ
అహిరాజభూష! భక్తావన దీక్ష! త్రి
శూల శోభితహస్త! మేలుకొనుమ

నీలకంఠ! మహాదేవ! మేలుకొనుమ
కాలకాల! కృపానిధి! మేలుకొనుమ
మీనకేతన విధ్వంస! మేలుకొనుమ
మేలు శ్రీశైలవాస! మమ్మేలుకొనుమ

కీర్తన (౪) భూపాలరాగం — చాపుతాళం

పల్లవి॥ మేలుకో శ్రీశైలవాసా దయానిధే
కాలకంఠ నిదుర మేలుకో

అ. ప. జాలమేల నిన్ను ప్రార్థించు భక్తుల
పాలింప సరగున మేలుకో ॥మే॥

చరణం. పంచభూతములకు పరుడవై విలసిల్లు
ఫాలలోచన! నిదుర మేలుకో
అంచితమ్ముగ శివకంచిని వెలసిన
ఆది పృథ్వీలింగ మేలుకో ॥మే॥

3 జలరూపముననుండు జంబుకేశ్వర
భక్త జనులను రక్షింప మేలుకో
కలిబాధలెల్లను తొలగించి మముఁబ్రోవ
కారుణ్యసాగర మేలుకో |మే|

4 అఖిలభూతములందు నంతర్యామివైన
అరుణాచలేశ్వర ! మేలుకో
నిఖిలచరాచర నిర్మాణధౌరేయ !
నీలకంఠ ! నిదుర మేలుకో |మే|

5 వాయురూపుఁడ వగుచు వసుధ భక్తులఁబ్రోవ
వామదేవ ! నిదుర మేలుకో
కాయజాంతకమమ్ము కరుణతో రక్షింప
కాళహస్తీశ్వర ! మేలుకో |మే|

6 దహరాకాశముఁదుందు దండిగ వెలుగు చి
దంబరేశ్వరలింగ ! మేలుకో
ఇహపర సుఖముల నిచ్చెదననిపాద
మెత్తిన నటరాజ ! మేలుకో |మే|

7 గంగాతీరమున నుప్పొంగుచు నివసించు
కాశీవిశ్వనాథ ! మేలుకో
సంగవర్జితులగుచు సన్నిధివసియించు
సాధుజనులను బ్రోవ మేలుకో |మే

8 అన్నిటికంటెనే నధికుఁడనని తెల్పు
అమరలింగేశ్వర మేలుకో

చిన్ని రేజమధువ! శ్రీసంగమేశ్వర!
శిష్టజనులనుబ్రోవ మేలుకో ।మే।

9 ఇంద్రకీలాద్రి వి శ్రాంతిగ నెలకొన్న
ఇభచర్మాంబరధర ! మేలుకో ।మే।
సాంద్రకరుణా ! దుర్గామల్లీశ్వరలింగ !
సమయమిదే ప్రోవ మేలుకో ।మే।

10 కోరినవరములఁ గొల్లఁగనిడు బాల
కోటీశ్వరలింగ ! మేలుకో
ఘోరపాపహరణ! గోకులవర్ధన!
గోకర్ణేశ్వరలింగ! మేలుకో ।మే।

11 గొప్పగ శ్రీశైల శిఖరమందున మహిమ
నొప్పుమల్లీశ్వర ! మేలుకో
ఒప్పులకుప్ప ! మా, యప్ప ! నాతప్పుల
తప్పక మన్నింప మేలుకో ।మే।

12 శ్రీసీతారాముల చేత సేవలుకొన్న
సేతురామలింగ ! మేలుకో
కాశీవాసులు గంగాతీర్థమభిషేకింపఁ
గాచియుండిరి నిదుర మేలుకో ।మే।

13 చిలుమూరుపురవాస! శ్రీరామలింగేశ!
కలుషహరణ ! నిదుర మేలుకో
ములుకుట్ల "లక్ష్మీనారాయణశాస్త్రి"
బుధవినుతపద నిదుర మేలుకో

చైతన్యం పరిపూర్ణమేక మచలం జ్యోతిర్మయం వ్యాపకం
తత్పంచాక్షర మంత్రమాద్యమమలం సూక్ష్మాతి సూక్ష్మంపరం
లింగంబ్రహ్మ సనాతనం సుమనసా ధ్యాతవ్య రూపం సదా
బాహ్యాభ్యంతర సంస్థితం పరశివం ప్రాణేశ్వరం భావయే.

హాద్దా విద్దెలకెల్ల నిద్దియని నాకైదేండ్లు రాగానె, మా
పెద్దల్ తొల్త నమశ్శివాయ యనువ్రాల్ పెన్వేడ్క నేలిప్తలో
దిద్దన్ బెట్టిరో! నాటనుండియు భవద్దివ్యాంఘ్రి దాసుండనై
ప్రొద్దుల్ పుచ్చుచునుంటి నీదయకుశంభూ పాహి మృత్యుంజయా!

పున్నెములాచరింపఁగల పూజ్యులరాజ్యము లేలనిమ్ము, వి
ద్వన్నుతులై యశంబును సదాగడియింపగనిమ్ము, సంతతా
త్యున్నత భోగభాగ్యములతోఁ దులఁదూఁగఁగనిమ్ము, నెమ్మినీ
సన్నిధినిమ్ము నాకదియెచాలును, శ్రీనగజామనోహరా!

కీర్తన (4) దర్బారురాగం — ఆటతాళం

పల్లవి॥ నిద్రచేఁబడలిననీదువదనపుసొంపు నిటలాక్షకనుఁగొంటిని

అ. ప. భద్రగుణోద్దామ! పరమపావననామ! అద్రిసుతాచిత్త
ధామ! లోకభీమ!

చరణం॥ చల్లనౌనీ జటాజూటమందున భాసిల్లఁగ భాగీరథి

హెచ్చు తెల్లని ముఖమున భస్మాంగరాగము
ఉల్లమునకుదివ్య జ్యోతియొసగుచునుండ

మిశ్ర॥ కొల్లలుగసురమునిగణమ్ములు తెల్లనగునీదురూపముఁగన
నల్లచేద్వారదేశమ్మున నెల్లవేళలవేచియుండిరి ॥నిద్ర॥

2 సుందరమైనట్టి ధవళకాంతులనీను సురుచిరముఖమందునా
మందహాసమనె చంద్రికవెలయ నానందమయుండవై విల
సిల్లి యుంటివి

మిశ్ర॥ ఇందిరావర చతుర్ముఖ దేవేంద్రులాదిగ సురవరులు నీ
సుందరాకారంబుఁ జూడఁగ డెందమున వాంఛించి
వచ్చిరి ।నిద్ర।

3 వాసులఁద్రోవనీ ధరణీతలమ్మున నీసరివేల్పులెవరూ
ఈశ మహేశా పరమేశ స్వప్రకాశా
దోసములనుపారఁ ద్రోలి దయఁజూడుమా

మిశ్ర॥ భాసమానకళావిశేషవిలాసియౌ భ్రమరాంబతోడుగ
వాసిఁగాంను శ్రీశైలశిఖరనివాస శ్రీమల్లికార్జునప్రభు ।నిద్ర

కుందేందుశంఖస్ఫటికోపమాయ
మహేశ్వరాయాశ్రిత వత్సలాయ
శ్రీ నీలకంఠాయ యమాంతకాయ
శివాసమేతాయ నమశ్శివాయ,

పురహార నీవుకన్నుఁగవమూసిన లోకము లస్తమించు, నీ
సురుచిరముల్ విలోకనల శోభిలులోకములెల్ల, నీ మహా
త్తరమహిమంబెఱుంగఁగవిధాతృముఖామరకోటికింతయున్
దరమగునా! యటంచు, నరుదారఁగ నాశ్రితులెల్లవేడినన్

ఎల్లజగత్ప్రభుండగు మహేశ్వరుఁడంతటఁగన్నుదోయిఁదా
మెల్లఁగవిచ్చి యాశ్రితు లమేయతరమ్మగు భక్తిఁపెంపునన్

గొల్లఁగవచ్చినారలని, కూరిమి మీఱఁగ నాల్గువైపులన్
జల్లనిచూపులన్ గని, ప్రశాంతి సభాస్థలిఁ, గొల్వుదీరినన్

## పరాకులు

1 శ్రీమదఖిలలోకాశ్చర్యకర దుష్టజనభయంకరమహాట్టహాసా!
2 సనకసనందన సనత్కుమార సనత్సుజాతాది మహాయో
గీశ్వర మానససరోవర విరాజమానరాజీవరాజహంసా!।బ।
3 శ్రీమదష్టోత్తరశత విజయకుమార పద్మాసన తారకాసురాది
దైత్యప్రాణాపహరణ సమర్థకుమార జన్మహేతుభూతా!।బ।
4 నందీశ్వర భృంగీశ్వర చండేశ్వరాది సకల ప్రమథగణ
పరివేష్టిత జగన్మంగళ స్వరూపా ! బహుపరాక్,
5 గంగానదీతీరవాస విశాలాక్ష్యన్నపూర్ణాంబా సమేత శ్రీకాశీ
విశ్వనాథస్వామిన్! మహాప్రభూ ! బహుపరాక్,
6 సకలలోకానర్థకర దుష్కార్యహారణ తత్పరా! బహుపరాక్,
7 ప్రళయకాలాభీల ప్రచండతరానల శిఖాజాజ్వల్యమాన
ఫాలలోచనా ! బహుపరాక్,
8 షడానన లంబోదర మహాభైరవ వీరభద్రాది మహావీరజన
మానసోల్లాసా ! బహుపరాక్,
9 శ్రీసీతాచల కుమారీసహిత రజతాచల శిఖరాగ్రవిహార
కౌతూహల వృషభేంద్రవాహా ! బహుపరాక్,
10 అనంతకోటి భక్తహృదయాభీష్టదాయక కుమార పరమ
కళ్యాణ స్వరూపా ! బహుపరాక్,

11 త్రిపురాసురాదిసంహారణ మేరుశైలకోదండా! బహుపరాక్'
12 ఆశ్రితజనసంరక్షణార్థావతార నిమిత్తీకృతవైభవాత్మ తే।బ
13 శ్రీమద్దివ్యకైలాస సంస్థాననివాసా! బహుపరాక్,
14 నిజదాసదాసమానస వశీకరా! బహుపరాక్,
15 భక్తజన మానసాంభోజభ్రమరా! బహుపరాక్,
16 శ్రీవారణాసీపుర దివ్యసౌధాంతర విహారా! బహుపరాక్,
17 పరమకళ్యాణ స్వరూపా! బహుపరాక్,
18 సదానిజదాస విశదహృదయ సరసిజ నివాస కృత్తివాసా।బ
19 నిరంతర హరిహర చరణ సరసిజ సేవాపరాయణ
శ్రీసనాతన భాగవత భక్తజనగీయమాన పవిత్రచరిత్రా! ।బ
20 శ్రీ శ్రీశైల విహార భ్రమరాంబాసమేత శ్రీ మల్లికార్జున
స్వామిన్! మహాప్రభో! బహుపరాక్,

శ్రీ ప్రభాత సేవాయాం ప్రబోధానంతరం భక్తానాం
సర్వాపరాధ క్షమాపణ స్తోత్ర మవధారయ.

అపరాధ సహస్రాణి క్రియంతేఽహర్నిశంమయా
దాసోయమితి మాంమత్వా క్షమస్వ పరమేశ్వర!
అంటి మహాపరాధినని, యాగ్రహ మందక వేగ్రబోవర
మ్మంటి నమస్కరించి, దయనూనుట నీకు సమంజసమ్ముగా
దంటి పదేపదే, యితరదైవములన్ నుతిసల్ప బుద్ధిలే
దంటిపదమ్ములంటి, సుఖదాయక! శ్రీనగజా మనోహరా!

నిరతము నీకథాఽమృతవిసర్గాల పానముసేయు జిహ్వాతా
నరుగునె? యన్యదైవ చరితార్ణవతోయములాను వేడ్క,వా
రిరుహ సుధారసమ్ము భ్రమరీపతిగ్రోలక, మాతుల ప్రసూ
నరుచిఁగొనన్ జనన్ దలఁచునా! మది, శ్రీనగజామనోహరా!

కీర్తన (8) ముఖారి రాగం – ఆటతాళం

పల్లవి. అపరాధముల సైచి యాదరింపుము నన్ను
ఆశ్రయించితి శంకరా! మహాదేవ ! |అప|

అ. ప. జపతపముల సేయఁ జాల సదాశివ!
కృపఁజూచి నన్నేలఁ గేల్మోడ్తునో తండ్రి! |అప|

చర॥ కలిమాయలను జిక్కి కల్మషాత్ముఁడనైచు
తలిదండ్రి గురుదైవ ములఁదూలనాడి

హే। ఇలనెన్నో పాతక ములను జేసితిఁగాని
కలనైన నీపాద జలజ మెంచఁగనైతి |అప|

చర। కామసంహరణ! నా కామితములఁ దీర్చి
ప్రేమతోఁగని నన్నేలెది నేలోకనెదవా?

హే। నేమముతో నీ నామ మనయముఁ దలచు
రామకృష్ణుని పాప రాశి హరియించి, నా |అప|

## పరాకులు

1 శ్రీమదఖిలలోకాశ్చర్యకర దుష్టజనభయంకరమహాట్టహాసా!
2 సనకసనందన సనత్కుమార సనత్సుజాతాది మహాయోగీ
శ్వర మానససరోవర విరాజమాన రాజీవరాజహంసా! |బ|

3 శ్రీమదష్టోత్తరశత విజయశూర పద్మాసన తారకాసురాది
దైత్యప్రాణాపహరణ సమర్థ కుమారజన్మ హేతుభూతా!।బ।

4 నందీశ్వర భృంగీశ్వర చండేశ్వరాది సకల ప్రమథగణ
పరివేష్టిత జగన్మంగళ స్వరూపా! బహుపరాక్

5 నిరంతర హరిహరచరణ సరసిజ సేవాపరాయణ శ్రీ సనా
తన భాగవత భక్తజన గీయమాన పవిత్రచరిత్రా! ।బ।

6 శ్రీ శ్రీశైలవిహార భ్రమరాంబాసమేత శ్రీ మల్లికార్జున
స్వామిన్! మహాప్రభో! బహుపరాక్

శ్రీ ప్రభాతసేవాయాం సర్వాపరాధక్షమాపణ స్తోత్రా
నంతరం దంతధావన మాచరయ.

విశ్వేశో జనకో హ్యుమాచజననీ గంగాచ మాతృష్వసా
దుండిభైరవ దండపాణి సదృశాః జ్యేష్ఠా మమభ్రాతరః
శ్రీ కాశీమణి కర్ణికాచ భగినీ భార్యా మమేయం మతిః
సత్కర్మాణి సుతాస్త్వమేవహృదయం కాశ్యాంకుటుంబంమమ.

జనకుండవీవు భక్తునకు శాంకరి తల్లి గజాస్యబర్హివా
హనులుసహోదరుల్ ప్రవిమహాత్ములుబంధులు నీదుభక్తిసా
ధనము ధనమ్ము దేశికులు తత్వవిదుల్ శివవైరివైరి ము
క్తినలిననేత్రి యాత్మ సుదతీమణి శ్రీనగజామనోహరా!

పోనేపోను, భవత్పరాఙ్ముఖులనే భాషింప, భాషింపగా
లేనేలేను, భవత్పదార్చకుల చెల్మింబాసి జీవింపగా
రానేరాను,భవత్కృపన్ గలుగ నిర్వాణమ్ముజన్మింపగా
గానేకాను,భవద్వియోగభవశిక్షార్హుండ,మృత్యుంజయా!

కీర్తన (6) కేదారగౌళ రాగం – చాపుతాళం

పల్లవి। దంతధావనము తడయ కవధరింప
తరుణమాయెను శంకరా ! ।దం।

అ. ప. దంతి చర్మవసనా ! దాసజనావనా!
దంతిరక్షక వినుత ! తరుణేందు శేఖరా ! ।దం।

చర। తరుణులెల్లరుగూడి కరములఁగలశం
కణ రవములు మ్రోయఁగా

హే। వరపూర్ణకుంభములు ధరియించి వరుసఁగా
హర ! శివ ! శంభో ! శంకర ! యనుచు నిలిచిరి ।దం।

చర। భానుఁడుద్భవించె భక్తులువచ్చిరినీ పదములు సేవింపఁగా

హే। దీనజనావన ! దానవ మర్దన !
మానితైశ్వర్యద ! మానిమానస నిలయ ! ।దం।

చర। వాసిగ శ్రీశైల మందు నాశ్రితులకు
వరమీయ వసియించిన

హే। భాసురగాత్రా ! భ్రమరాంబా మల్లికార్జున !
డోసిలొగ్గితిని నా దోసములను మాన్పి ।దం।

## పరాకులు

శ్రీమదఖిల లోకాశ్చర్యకర దుష్టజనభయంకర మహాట్టహాసా!

2 గంగానదీతీరవాస విశాలాక్ష్యన్న పూర్ణాంబా సమేత
శ్రీకాశీవిశ్వనాథ స్వామిన్ ! మహాప్రభో ! ।బహుపరాక్।

3 సకలలోకానర్థకర దుష్కార్య హరణ తత్పరా ! ।బహు

4 ప్రళయ కాలాభీల ప్రచండతరానల శిఖా
జాజ్వల్యమాన ఫాలలోచనా ! । బహుపరాక్ ।

5 నిరంతర హరిహర చరణ సరసిజ సేవాపరాయణ శ్రీస
నాతన భాగవత భక్తజన జేగీయమాన పవిత్రచరిత్రా! ।బ।

6 శ్రీ, శ్రీశైల విహార భ్రమరాంబా సమేత శ్రీమల్లికార్జున
స్వామిన్ ! మహాప్రభో ! । బహుపరాక్ ।

శ్రీ ప్రభాతసేవాయాం దంత ధావనానంతరం అభ్యంగన
స్నానమతథారయ.

వేదాంత వేద్యాయ, మహోదయాయ
కైలాసవాసాయ, శివాధవాయ
శివస్వరూపాయ, సదాశివాయ
శివాసమేతాయ, నమశ్శివాయ

స్నానమొనర్చి, శుభ్రవసనమ్ము ధరించి, సరోరుహాసనా
సీనుఁడనౌచు, బిల్వ తులసీదళ చందనపుష్పరాజిచే
బూని యలంకరింపఁగ ప్రభూ !నిమరమ్మన జాఁగుసేతువే
లా ! ననుఁగన్నతండ్రి ! సకలాత్మక ! శ్రీనగజామనోహరా !

అంచితభక్తి నిన్ను హృదయాబ్జముపై శ్రుతినూక్తిమైఁబ్రతి
ష్ఠించి,సుధాభిషేకములచే నలరించి, ప్రసూనరాజి న
ర్చించి భవద్గుణావళిభజించి; భవాబ్ధి దరింపనెంచి, కాం
క్షించితి నీదురాక,దయసేయుము శ్రీనగజా మనోహరా

## కీర్తన (7) నవరోజురాగం — ఏకతాళం

పల్లవి శ్రీశైల శిఖరసంచారా! శ్రీ భ్రమరాంబా హృచ్చోరా
భాసురరుచి విమలశరీరా! పాలింపఁగ వేగమె రారా॥శ్రీ॥

అ. ప. పరిమళ తైలముఁ జేఁబూని వరసతులతులితమౌ భక్తి
కరకంకణములుఘల్లుమనపురహర! నీశిరమంటెదరు॥శ్రీ

చరణం। ఘుమఘుమలాడెడు గంధముతో ప్రమదామణు
లెల్లరుఁ గూడి
విమలమ్మగు నీదేహమును క్రమముగ నల్గులు నల్చెదరు ॥శ్రీ

4 నిరుపమ మంజుల సౌరభముల్ పరగెడు పన్నీటను నీకు
తరుణీమణులభ్యంగనము తడయక సేయింతురు దేవ ! ॥శ్రీ॥

5 బాలచంద్రధర పాపహర ! నీలకంఠ కరుణాజలధే !
మేలగుదువ్వలువలునీకు బాలామణులర్పించెదరు ॥శ్రీ॥

6 నవమాలూరదళాంచితమౌ ప్రవిమలసుమమాలలుఁ గూర్చి
భవ! శంకర! హర! శివ! నీకు భక్తిసతీమణు లొసఁగెదరు॥శ్రీ

7 సురుచిరమౌ దర్పణమునునీ కరమునఁగొని కన్గొనుచుండ
వరమృగమదతిలకము నుదుటన్ గిరిరాట్సుతదిద్దును స్వామి ॥శ్రీ॥

8 శ్రీపతిసన్నుత సుచరిత్రా ! శ్రితజన సంతతి నుతిపాత్రా
రావేలర కావఁగవరదా ! రాధాకృష్ణార్చితపాదా ॥శ్రీ॥

## పరాకులు

1 శ్రీమదఖిల లోకాశ్చర్యకర సౌందర్యలీలావిలాస విభ్ర
మావిర్భావ హేతుభూత దివ్యమంగళ విగ్రహా ॥బహు॥

2 షడానన లంబోదర మహాభైరవ వీరభద్రాది మహావీర
జన మానసోల్లాసా ।బహుపరాక్।

3 శ్రీ శీతాఽచల కుమారీ సహిత రజతాచల శిఖరాగ్ర
విహారకౌతూహల వృషభేంద్రవాహా ।బహుపరాక్।

4 అనంతకోటి భక్తహృదయాభీష్టదాయక కుమార పరమ
కళ్యాణ స్వరూపా ।బహుపరాక్।

5 నిరంతర హరిహరచరణ సరసిజ సేవాపరాయణ శ్రీ సనా
తన భాగవత భక్తజన జేగీయమాన పవిత్రచరిత్రా ।బ।

6 శ్రీ శ్రీశైలవిహార భ్రమరాంబాసమేత శ్రీ మల్లికార్జున
స్వామిన్ మహాప్రభో! ।బహుపరాక్।

శ్రీ ప్రభాతసేవాయాం అభ్యంగ స్నానానంతరం
శ్రీ నవరత్నఖచిత సింహాసన మవధారయ

శ్రీరంజిల్లెడు నాగహారముల్ సరిదిద్ది
ప్రీతిమై నెమ్మేన భూతిఁదాల్చి
పొందౌ జటాజూట మందు గంగాదేవి
వెలయంగఁ జంద్రుండు తలను మెఱయ
రుద్రాక్ష భద్రాక్షరుండ మాలిక లురం
బందెంతయును వేడ్కఁజిందులాడ
కరిచర్మ వసనమ్ము ధరియించి, పన్నగే
శ్వరుఁడు మోల్త్రాడుఁగా వరలుచుండ
నెడమ కుడి తొడలందు నగేశపుత్రి
పార్వతియు, నేకదంతుండు భాసిలంగ

వాసిఁగొను నవరత్న సింహాసనమునఁ
గొలువుఁ దీరిన శ్రీశైల నిలయుఁగాంచి

వామే శైలసుతా పురస్తువృషభః పశ్చాత్సురేంద్రాదయః
దైత్యాశ్చ విధిశ్చపార్శ్వదళయోరగ్న్యాదికోణేషుచ
భృంగీ,నారద, బాణ, భైరవ, గజాస్య, స్కంద, వీరేశ్వరాః
మధ్యేశుభ్రసరోజ కోమలరుచిం శంభుంభజే పాండురం

అంగన లిర్వురున్ యిరుగెలంకల కుచ్చులలంకరింప, భా
షాంగన వీణమీటఁ, త్రిదశాంగన లింపుగఁ బాటఁబాడ, వా
రాంగనలెల్ల నర్తనములాడఁ బఠింప విధాత వేద వే
దాంగములన్, ముదమ్మెఁగొను దైవమ! శ్రీనగజామనోహరా

అనవద్యుం డమృతస్వరూపుఁ డకలంకాత్ముండ జేయుండజుం
డనఘుండచ్యుత భక్తవత్సలుఁ డమర్త్యారాధ్యుం డపర్ణా విభుం
డనయం బిష్టఫలప్రదుండఖిలలోకారాధ్యుఁ డస్మత్ప్రభుం
డని హర్షించి, తిరస్కరింతు భదన్యాపేక్ష, మృత్యుంజయా!

కీర్తన (8) దర్బారు రాగం — ఆదితాళం

పల్లవి॥ కొలువుఁదీర మన కుంజరదమనుఁడు
కొలువఁగ రారే కోరిక లలరఁగ నేఁడు ।కొలువుదీరె।

అ. ప. చిలువల సొమ్ములు శిరమున జాహ్నవి
వెలయ శశిమౌళి వేడ్కమైఁ దనరఁ దాను ।కొలువు।

1 చర। కరమునడమరు త్రిశూలములుధరింపభస్మత్రిపుండ్రయుత
యురమునకపాలహారములురహింప వామభాగమందున

కరుణామయి కాత్యాయని నివసింపయిరుప్రక్కలషణ్ముఖ
కరిముఖు లిర్వురుంబరి వేష్ఠింప సొంపుగా ప్రణవ పీఠమున

2 నందిభృంగీశులు జేజేలుందెలుప శృంగారమ్ముగ నర
వింద దళాక్షులు నర్తనమ్ము సలుప నాదరతుంబురులా
నందాత్ములునై వీణలు శృతిఁగలుప బృందారక సనకస
నం;దాదులాగమోక్తి మదిఁదలఁప శ్రీనగజా,
మనోహరుఁడు ॥శ్రీ॥

3 జగత్సృష్టి కారణుఁడు వాణీధవుఁడు హంసాశ్వంబలరఁగ
జగత్పాలనాకరుఁడు రమాధవుఁడు గరుడాశ్వంబలరఁగ
దిగధిపతులు తత్సతులు శచీధవుఁడు సురలుఁగూడి కొల్వ భు
జగహారుఁడు శ్రీకరుండు మాధవుఁడు శ్రీ రామకృష్ణ
వరదుఁడు ॥శ్రీ॥

వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాం పతిం
వందే సూర్యశశాంక వహ్నినయనం వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయంచ వరదం వందే శివంశంకరం

నినుపూజించి నమస్కరింపఁ గరముల్ నీరూపమున్గాంచ లో
చనముల్ నీకథలన్ వినన్ జెవులు నీసాన్నిధ్యమున్ గోర నె
మ్మనమున్ నిన్నునుతింప వాణి నినుసమ్మానించి సేవింప నీ
తను వర్పింతు ననుగ్రహింపుము మహాత్మా! పాహి
మృత్యుంజయా

గతజన్మంబున కన్న మిన్నయగు దుష్కార్యమ్ము చేయించి స్వా
గత మిప్పింతువా? కాలకింకరులకున్ గాదేని సత్కార్య

[illegible]తునిన్ జేసి దివంబొసంగెదవొ? ముక్తిన్ జేర్తువొ? త్వత్పదా
శ్రితుఁడఁ భక్తుఁడ దానపాత్రుఁడ నమస్తేపాహిమృత్యుంజయా

కీర్తన (౯) కాఫీరాగం — త్రిశ్రగతి

పల్లవి॥ చూడఁగల్గెను శివుని సుందరరూపము

అ. ప. వేడుకలగ శ్రీశైల విభుని మల్లికార్జున ప్రభుని ।చూ।

1 చర। శిరమున గంగాభవాని యురమున రుద్రాక్షమాలలు
కరమునందు త్రిశూలమును వరడమరుధరించిన
స్వామిని ।చూ।

2 శుద్ధసత్వ దేహముప్ర సిద్ధ చర్మచేలము
సిద్ధసాధ్యసురసేవా బద్ధపదసరసీరుహుని ॥చూడ॥

3 నాగహారములుధరించి నగరాజాత్మజనుఁగూడి
భోగమోక్షములనొసంగుబూదిపూతరాయునినేడు॥చూ

4 నేమమొప్పచామరముల నేర్పుగఁ బ్రమధులు వీఁవ
రామకృష్ణవరదుని శ్రీ సోమశేఖరునినేడు ॥చూడ॥

## పరాకులు

1 శ్రీమదఖిలలోకాశ్చర్యకర దుష్టజనభయంకరమహాట్టహాసా!
।బహుపరాక్

2 త్రిపురాసురాది సంహారణ మేరుశైలకోదండా! ॥బహు॥

3 శ్రీ వారణాశీపుర దివ్యసౌధాంతరవిహారా! ॥బహు॥

4 ఆశ్రితజనసంరక్షణార్థావతార నిమిత్తీకృత వైభవాకృతే! బ

5 నిరంతర హరిహరచరణ సరసిజసేవా పరాయణ శ్రీసనాతన భాగవత భక్తజనజే గీయమాన పవిత్రచరిత్రా!
॥బహుపరాక్॥

6 శ్రీ, శ్రీశైల విహార భ్రమరాంబాసమేత శ్రీ మల్లికార్జున స్వామిన్ మహాప్రభో! ।బహుపరాక్।

శ్రీ ప్రభాతసేవాయాం నవరత్న ఖచిత సింహాసనా పీఠానంతరం
పంచాంగ శ్రవణ మవధారయ,

తిధి, ర్వారంచ, నక్షత్రం। యోగఃకరణమేవచ
శ్రుణు గౌరీ మనోనాధ! పంచాంగఫల ముత్తమం
ఆయుర్వృద్ధికరం, యశోధికకరం, లక్ష్మీకరం, శ్రీకరం
చిత్తానందకరం, రణేజయకరం, శ్రేయస్కరం, సాంప్రతం
భాగ్యారోగ్య కళత్ర సంతతికరం, శ్రోతుశ్చ పుణ్యాకరం
తత్పంచాంగ మిహావధారయ ముదా। త్రైలోక్యవశ్యాకరం

కీర్తన (10 దర్బారురాగం — మిశ్రచాపుతాళం

పల్లవి॥ పంచాంగశ్రవణ మవధరింపుమా! ప్ర
పంచవిధానముఁగనుమా! శంభో! పం॥

అ,పల్ల॥ పంచభూతమయ ప్రకృతినంతటను, వి
రించి ద్వితీయప్రహరార్థ మందునను,

మిశ్ర॥ మించి వైవస్వతమనువు, కాం
క్షించి కలి ప్రథమపాదము, పా
లించు జంబూద్వీపమున, బుధు
లెంచ భారతదేశమున నలరు, ॥పం॥

చరణ॥ అరయ, తిథి వార, నక్షత్ర, యోగ, కరణము
లిరవొందఁ బాలభాస్కరుఁడు పాడసూప సు
స్థిరభక్తి శ్రీ సనాతన భాగవత భక్తులు—
అరుదారఁ నినుఁగాంచి। ముఱియుచు వినిపింప

మిశ్ర॥ వర సతీసుతహిత ప్రమథులు।
సుర మునులుఁ గొలువ విలసిలు శ్రీ గిరివాసా!
మల్లికార్జునప్రభు! కరుణతో రామకృష్ణనుతపద ।ప।

# పరాకులు

శ్రీమదఖిలలో కాశ్చర్యకర దుష్టజనభయంకర మహాట్టహాసా
।బహుపరాక్।

3 నిజదాసదాస మానసవశీకరా! ।బహుపరాక్।

4 భక్తజనమానసాంభోజ భ్రమరా ।బహుపరాక్।

5 నిరంతర హరిహరచరణ సరసిజసేవాపరాయణ శ్రీసనాతన
భాగవతభక్తజనజేగీయమాన పవిత్రచరిత్రా ।బ।

6 శ్రీ. శ్రీశైల విహార భ్రమరాంబా సమేత శ్రీమల్లికార్జున
స్వామిన్ మహాప్రభూ! ।బహుపరాక్।

కనులున్నన్ ఫలమేమి, నీ యమర భక్తశ్రేణి వీక్షింపకే
తనువున్నన్ ఫలమేమి, నీ మృదు పదద్వంద్వమ్ము సేవింపకే
మనమున్నన్ ఫలమేమి, నీ విమలనామంబాత్మ చింతింపకే
ధనమున్నన్ ఫలమేమి, లోభికి, మహాత్మా! వాహిమ్మృత్యుం
జయా॥

వరవృషభేంద్ర వాహనుడవై పరివారముతో మదీయ మం
దిరమున కేగుదెంచి, శ్రమతీరఁగ మజ్జనమాడి, మంగళా
భరణ విభూషితుండవయి, బంగరు పీఠమలంకరించి, నీ
చరణ సరోజ మర్చన కొసంగుము, శ్రీనగజా మనోహరా!

శ్రీమచ్ఛుభకృత్ శ్రావణ పూర్ణిమా బుధవారం తా. 15—8—1962

శ్రీ, శ్రీశైల భ్రమరాంబా మల్లిఖార్జున స్వామివారి పాదారవిందములయందు శ్రీసనాతన భాగవత భక్తసమాజ షోడశ సమావేశ మహోత్సవమున సమాజ సభ్యులచే భక్తి పురస్సరముగా సమర్పింపఁబడిన

# శ్రీ సదాశివ మానస పూజ

శ్రీ ప్రభాత సేవాయాం పంచాంగ శ్రవణానంతరం
శ్రీసదాశివ మానసపూజా మవధారయ.

కీర్తన (11) మలయమారుతిరాగం — ఏకతాళం

పల్లవి॥ శ్రీశైల శిఖరవాస ! శ్రీ భ్రమరాంబా సమేత

అ.పల్లవి॥ శ్రీ శివ ! శంభో ! మహేశ ! చేకొను మానసపూజను ॥శ్రీ॥

చరణ॥ అతులిత సంవత్సదాత ! ఆవాహనమిదే నీకు
శితికంధర ! రత్నఖచిత సింహాసనమిదే నీకు ॥శ్రీ॥

శ్రీ వాసవాది వందితపద ! పాద్యంబియ్యదే నీకు
ఆ శరహర ! శుభకరకర ! అర్ఘ్యం బియ్యదే నీకు ॥శ్రీ॥

4 అనుపమ తాండవఖేలన ! ఆచమనం బిదే నీకు
మనసిజ గర్వాపహరణ ! మధుపర్కంబిదే నీకు ॥శ్రీ॥

5 పాలిత భక్తప్రకాండ ! పంచామృత మిదే నీకు
శూలపాణి ! స్నానార్థము శుద్ధోదకమిదే నీకు ॥శ్రీ॥

6 లోకాధిప ! సువర్ణాభిషేకంబియ్యదే నీకు
ఆకాశ సుకేశపాశ ! ఆచమనంబిదే నీకు ॥శ్రీ॥

7 వామదేవ ! విమలభావ ! వస్త్రయుగ్మమిదే నీకు
తామసగుణ విరహిత ! శు, ద్ధాచమనం బిదే నీకు ॥శ్రీ॥

8 పాప జందెములదాల్ప ! య, జ్ఞోపవీతమిదే నీకు
తాపసనుత సుచరితా ! శు, ద్ధాచమనంబిదే నీకు ॥శ్రీ॥

9 వారిజ భవవినుత ! భస్మ, ధారణ మియ్యదే నీకు
చారుతర జటాకలాప ! చందనమియ్యదే నీకు ॥శ్రీ॥

10 దహరాకాశ ప్రకాశ ! ధవళాక్షత లివే నీకు
తుహినాచల సంచారా ! తులసిదళములివే నీకు ॥శ్రీ॥

11 భీషణ స్వరూప ! భవ్య, బిల్వదళములివే నీకు
పోషిత బ్రహ్మాండభాండ ! పుష్పచయంబిదే నీకు ॥శ్రీ॥

12 అహివిభూష! తుమ్మిపూల, నర్పించెద నిదే నీకు
మహనీయ కథా విశేష మల్లెపూలివే నీకు ।శ్రీ।

13 మత విభేద విరహితా! పరి, మళ ధూపంబిదే నీకు
శ్రిత జన సంరక్షణ! గో, ఘృత దీపంబిదే నీకు ।శ్రీ।

14 దారిద్ర్య ధ్వంసక! శు, ద్ధాచ మనంబిదే నీకు
నారదాది వినుత! మహా, నైవేద్యంబిదే నీకు ।శ్రీ।

15 రజతాద్రీశ్వర! హస్త, ప్రక్షాళన మిదే నీకు
రాజశేఖరా! పాద, ప్రక్షాళన మిదే నీకు ||శ్రీ||

16 ఆపదుద్ధారక! శు, ద్ధాచమనం బిదే నీకు
తాపస జనమందారా! తాంబూలంబిదే నీకు ||శ్రీ||

17 హాలాహల భక్షణ! శు, ద్ధాచమనం బిదే నీకు
నీలకంఠ! కర్పూరపు, నీరాజన మిదే నీకు ||శ్రీ||

18 వ్యాళేంద్ర విభూషణ! శు, ద్ధాచమనంబిదే నీకు
మాలతీ సుమార్చితపద! మంత్రపుష్ప మిదే నీకు ||శ్రీ||

19 దాసజనావన దక్ష! ప్ర, దక్షిణ మిచ్చేదే నీకు
నాసికాగ్ర దర్శనీయ! నమస్కారమిదే నీకు ||శ్రీ||

20 ఛత్రచామరాద్యగణిత! సమస్తోపచారములం బ
విశ్రమతినిడితి సుమాక,శత్రు! మల్లికార్జున ప్రభు! ||శ్రీ||

21 అనయము నీ మానసపూజను పఠించువారలఁగ్రుపఁ
దనరంగ నేలుకొనుమిక, రా, ధాకృష్ణ మనోవిహార! ||శ్రీ||

చేసిన నీసమర్చనలఁ జేయవలెన్, మదిలేని పాపముల్
వాసిన నీకటాక్షమునఁ బాయవలెన్, సిరిసంపదాళిఁగై
సేసిన నీవె మాకు దయ చేయవలెన్, దుదిముక్తి నీయఁగాఁ
దీసిన నీదుసన్నిధికిఁ దీయుము, శ్రీనగజామనోహరా!

కలుములొసంగు దాతవని కన్గొని, కన్గొన లశ్రుబిందువుల్
జలజలరాల జాల్గరఁగఁజాలిన, చాలిన భక్తిమ్రొక్కి, తాఁ
గులమును గోత్రమున్ దెలిపి కోర్కెను జెప్పని, లేమిఁబాపుకో
తలఁచినవానిఁ, బ్రోవకెటు తప్పును, శ్రీ నగజామనోహరా!

కీర్తన, (12) కమాస్‌రాగం — ఆదితాళం

పల్లవి॥ నీలకంఠ ! బ్రోవ; వా; రా; వ దేవా ! ॥నీలకంఠ!
జాలమేలనీ పాల; బడితి పార్వతీశ ॥నీల॥

అ.పల్లి॥ బాల చంద్రమౌళి ! చాలనమ్మితి, రా
వేలసేయ భక్త పాల ! మౌనిహృదయాబ్జలోల ॥నీల॥

2 చర॥ మదనగర్వభంగ ! వృషభరాట్తురంగా !
నాదు నంతరంగ మందున శుభాంగా

హే॥ నీసురూపమే పామకొల్చినాడ
మోదమలరగాన న్నాదుకొమ్ము దాసవరద ।నీల।

చర॥ అజముఖాదిపోష ! భుజగరాట్భూష !
సుజన హృదయతోష ! రాజదమలవేష !

హే॥ నిజముగా నీపాద రజమునందాల్తుమీద
రుజల బాపరాద గజచర్మాంబర ! వాద !  ॥నీల॥

చర॥ కన్నతండ్రివని నన్ను తలపమదిని
కన్నడసేయనీ కన్నదైవమిలను

హే॥ ఎన్న నెవ్వరో పన్నగభూష ! నా
విన్నప మాలింపు చెన్నమల్లీశ్వర ! ధీర ! ।నీల।

## పరాకులు

శ్రీ మదఖిల లోకాశ్చర్యకర దుష్టజనభయంకర మహాట్టహాసా!

2 పరమ కల్యాణ స్వరూపా ! ॥బహుపరాక్॥

3 సదా నిజదాస విశద హృదయ సరసిజనివాస!
కృత్తివాసా. ।బ।

4 నిరంతర హరిహర చరణ సరసిజ సేవాపరాయణ
శ్రీసనాతన భాగవత భక్తజనజేగీయమాన పవిత్ర
చరిత్రా! ।బ।

5 శ్రీ, శ్రీశైల విహార భ్రమరాంబా సమేత మల్లికార్జున
స్వామిన్ మహాప్రభో! ।బహుపరాక్।

శ్రీప్రభాత సేవాయాం శ్రీసదాశివ మానసపూజానంతరం
భక్తానాం స్తోత్రాణ్యవధారయ

చల మొక్కింతయు లేక, నీచరణ దాస్యంబబ్బఁగాఁజేసి, భక్తులలో నొక్కనిగా గ్రహించి, సదయోత్సల్ పల్కునన్నోబ్వఁగా వలెనన్నన్, మఱినీవె దిక్కు, భువనస్వామి! మహాదేవ! యీ కలిలో నీసరి వేల్పుఁగాననిఁక, భర్గా ।పాహిమృత్యుంజయా।

నేరము లెంచనేల, కరుణింపు శివాహృదయాబ్జలోల! నేఁగోరితి నిన్నుచాల, మదిఁగోర్కెలుఁ దీర్పుము భక్తపాల! సద్భూరి యశోవిశాల, పరిపూర్ణమహాత్మ్య గుణాలవాల! వేసారితి తాళఁజాల నిఁక జాలమ? శ్రీనగజామనోహరా!

కీర్తన, (18) శహానరాగః = మిశ్రచాపుతాళం =

పల్లవి॥ ప్రొద్దుపొడుపగనుపే నిద్దురలోననే
పొడగంటి ముక్కంటినీ పోషిత విబుధుని ॥పొ॥

అ. పల్లవి॥ ఒద్దికతో వామ భాగమందున గౌరి
ముద్దులొలుకఁగఁ బలుక మురియుచుండెడి,
శశిధరుని ॥పొ॥

చర॥ కరిచర్మమును దాల్చి హరిణమ్ముఁ జేఁబూని
కరుణాంతరంగుఁడై కైలాసగిరియందు

హె॥ సురలు సేవింప, భూసురులు సన్నుతింప
పరమ భక్తులతో, సం బరమునందెడి, పశుపతిని ॥ప్రా॥

చర॥ కాలపాశము తగిలి బాలుఁడు సోలిన
శూలముఁ జేకొని కాలు గర్వమడచి

హె॥ లీలఁ గేలూని ముని బాలునేలిన గిరిజా
లోలు ! రామకృష్ణు పాలించు, భవాబ్ధి తరణుని ॥ప్రా॥

ఉత్సాహ వృత్తము

భోగిభూష ! ధవళదేహ ! భూరి భక్తవందితా
రాగనేత్ర ! చంద్రమౌళి రజతగిరి సుశోభితా !
నాగచర్మ వసన ! సద్గుణాకరా ! మహేశ !మత్ !
భాగధేయ పార్వతీశ ! పాహిమాం పరాత్పరా !

ప్రాయము తీరనాయె, మృదుపాద సమర్చన కల్గదాయె, నీ
సాయమ లభ్యమాయె, పలుసారులు చేరఁ జనంగజీరి, శం
భోయనఁ బల్కవాయె, నను బోషణసేయుట భారమాయె, రా
తాయనవాయె, నేలదయరాదయ ! శ్రీ నగజామనోహరా !

కీర్తన, (14) కళ్యాణిరాగం — ఆదితాళం

పల్లవి॥ గౌరీ మనోనాయక ! సుఖదాయక ! ॥గౌరీ॥

అ.పల్ల॥ ఎరీ నీసరి వేల్పు, లీరేడు భువనముల ॥గౌరీ

చర॥ నేరము చేఁగనే కోరితినిను చాల
మాఱుపమనఁజాల మేలా, కరుణాలవాల

కాపు॥ నీ—మృదు పదాబ్జముల మదినీ—
నెలకొల్పి వేసితిని,

మిశ్ర॥ రార! శ్రీశివ పరిపూర్ణసాత్వికా
కార! ప్రముఖపరివార! దురితపరి
హార! భక్తజన మానసాబ్జసం
చార! రాధాకృష్ణ హృద్విహార! ।గా।

గజ చర్మాంబర! నీలకంఠ! హర! గంగానాథ! విశ్వేశ! కా
యజగర్వాపహ! క్రూరదైత్యదమనా! యక్షేశ సన్మిత్ర! శ్రీ
రజతాద్రీశ్వర! భూతనాయక! శివార్ధాంగ ప్రియా! విష్ణుప
ద్మజబృందారకబృంద వందితపదా! మాంపాహిమృత్యుంజయా

మానము లేని శౌర్య మభిమానము లేని ధనార్జనమ్ము; స
న్మానము లేని విద్య; బహుమానము లేని ప్రియానులాపముల్
దానము లేని చేయి; భవదర్శన లేని గృహమ్ము; నిశ్చల
జ్ఞానము లేని జన్మ; వృథగాఁ జను, శ్రీనగజామనోహరా!

తనువుఁ దొరంగి జీవములు తర్లెడి వేళ, సతీ సుతాప్త బం
ధు, నికరమెల్లఁ గూడ, మది దూల, భవా! శివ! శంకరా!
హరా!

యని, నిను సంస్మరింప స్మరణయమ్మునఁ దోపదు భీతి, యిప్పుడే
యనెద "నమశ్శివాయ" యనియాత్మను, శ్రీనగజామనోహరా!

# శ్రీ శివస్తోత్ర పంచాక్షరి

నాగేంద్రహారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ, మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మైనకారాయ నమశ్శివాయ

మందాకినీ సలిల చందనచర్చితాయ
నందీశ్వర ప్రమథనాధమహేశ్వరాయ
మందారముఖ్య బహు పుష్పసుపూజితాయ
తస్మైమకారాయ నమశ్శివాయ

శివాయ గౌరీవద నారవింద
సూర్యాయదక్షాధ్వరనాశకాయ
శ్రీనీలకంఠాయ వృషధ్వజాయ
తస్మైశికారాయ నమశ్శివాయ

వశిష్ఠ కుంభోద్భవ గౌతమాది
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానరలోచనాయ
తస్మైవ కారాయ నమశ్శివాయ

యజ్ఞస్వరూపాయ జటాధరాయ
పినాకహస్తాయ సనాతనాయ
సుదివ్య దేహాయ దిగంబరాయ
తస్మైయకారాయ నమశ్శివాయ

## ప్రాతఃస్మరణ శ్లోకములు

ప్రాతస్స్మరామి పరమేశ్వర పంచవక్త్రమ్
ఫాలాక్షకీల పరిపోషిత పంచవాణం
భస్మత్రిపుండ్ర రచితం ఫణికుండలాఢ్యం
కుందేందుచందన సుధారస మందహాసమ్

ప్రాతర్భజామి పరమేశ్వర బాహుదండాన్
ఖట్వాంగశూల హరిణాహిపినాక యుక్తాన్
గౌరీకపోల కుచరంజిత పత్రరేఖాన్
సౌవర్ణ కంకణ మణిద్యుతి భాసమానమ్

ప్రాతర్నమామి పరమేశ్వర పాదపద్మం
పద్మోద్భ వామరమునీంద్ర మనోనివాసమ్
పద్మాక్షనేత్ర సరసీరుహపూజనీయం
పద్మాంకుశధ్వజ సరోరుహలాంఛనాఢ్యమ్

ప్రాతర్వదామి పరమేశ్వర పుణ్యనామం
శ్రేయః పదం సఖలదుఃఖ వినాశహేతు
సంసార తాపశమనం కలికల్మషఘ్నం
గోకోటిదాన ఫలదం స్మరణేన పుంసామ్

ప్రాతశ్శ్రయే శ్రుతిమతాం పరమేశరూపం
కర్పూరకుంద ధవళం గజచర్మచేలమ్
గంగాధరం ఘనకపర్ద విభాసమానం
కాత్యాయనీతను విభూషిత వామభాగమ్

శ్రీ పంచరత్నాని మహేశ్వరస్య
భక్త్యాపఠేద్యస్సుగతిః ప్రభాతే
ఆయుష్య మారోగ్య మనేకభోగాన్
ప్రాప్నోతి కైవల్యపదం దురాపం

## శ్రీమృత్యుంజయ స్తోత్రం

కీర్తన (15) సారంగరాగం — ఏకతాళం

పల్లవి॥ మృత్యుంజయా పాహి మృత్యుంజయా పాహి
మృత్యుంజయా పాహి మృత్యుంజయా

అ.పల్లు॥ శంభో మహాదేవ, శంభో మహాదేవ
శంభో మహాదేవ గంగాధరా! ।మృత్యుం॥

2 అ ద్రిశజాధీశ, విద్రావితా ఘ
భద్రాకృతే! పాహి మృత్యుంజయా।
ఆ కాశకేశాఽమరాధీశవంద్యా
త్రిలోకేశ్వరా! పాహి మృత్యుంజయా!

3 ఇం దూఫలేందుప్రభో త్ఫుల్ల కుందార
విందాకృతే! పాహి మృత్యుంజయా !
ఈ క్షాహతానంగ, దాక్షాయణీనాథ
మోక్షా ఽ కృతే! పాహి మృత్యుంజయా !

4 ఉ క్షేశసంచార! యక్షేశ సన్మిత్ర
దక్షార్చితా! పాహి మృత్యుంజయా!

ఊ హాపథాతీత మహాత్మ్య సంయుక్త
మోహాంతకా! పాహి మృత్యుంజయా!

5 ఋ ద్ధిప్రదా శేష! బుద్ధి ప్రతారజ్ఞ!
సిద్ధేశ్వరా! పాహి మృత్యుంజయా!
ౠ పర్వతోత్తుంగ శృంగాగ్ర సంగాంగ
హేతో!సదా, పాహి మృత్యుంజయా!

6 ఌ ప్తాత్మ భక్తౌఘ సంఘాతి సంఘాతు
కారిప్రహా పాహిమృత్యుంజయా
ౡ తీకృతానేకపారాది కృత్యాంత
నీయాధునా పాహి మృత్యుంజయా! ।మృ।

7 ఏ కాదశాకార! రాకేందుసంకాశ!
శోకాంతకా! పాహి మృత్యుంజయా!
ఐ శ్వర్యధామార్క వైశ్వానరాభాస
విశ్వాధికా! పాహి మృత్యుంజయా! ॥మృ॥

8 ఓ షధ్యధీశాంశు భూషావి పాపౌఘ
మోక్షప్రదా! పాహి మృత్యుంజయా!
ఔ ద్ధత్యహీన ప్రబుద్ధప్రభావ!
ప్రబుద్ధాఖిలా! పాహి మృత్యుంజయా! ॥మృ॥

9 అం బాసమాశ్లిష్ట! లంబోదరాపత్య!
బింబాధరా! పాహి మృత్యుంజయా!
అః స్తోక కారుణ్య! దుస్తార సంసార
విస్తారణా పాహి మృత్యుంజయా! ॥మృ॥

10 క ర్పూర గౌరాగ్ర సర్వార్థ్య! కందర్ప
దర్పాపహా! పాహి మృత్యుంజయా!
ఖ ద్యోతనేత్రాగ్ని విద్యుద్గ్రహోత్థాది
విద్యోతితా! పాహి మృత్యుంజయా!

11 గం ధేభ చర్మాంగ సక్తాంగ సంసార
సింధుప్లవా! పాహి మృత్యుంజయా!
ఘ ర్మాంశు సంకాశ! ధర్మైక సంప్రాప్య
శర్మప్రదా! పాహి మృత్యుంజయా!

12 జో త్పత్తి భీజాఖిలోత్పత్తిబీజా
మరాధీశ! మాంపాహి మృత్యుంజయా!
చం ద్రార్థ చూడా మరున్నేత్రకాంచీ
నగేంద్రాలయా! పాహి మృత్యుంజయా!

13 ఛం దశ్శిరోరత్న సందోహ సంవేద్య
మందస్మితా! పాహి మృత్యుంజయా!
జ న్మక్షయాతీత చిన్మాత్రమూర్తే
భవోన్మూలనా! పాహి మృత్యుంజయా!

14 ఝ ణచ్చారుఘంటా మణి వ్రాతకాంచీ
గుణశ్రోణికా! పాహి మృత్యుంజయా!
ఞ నిత్యప్రచింతా తరంగప్రమోదాట
నానంద హృ,త్పాహి మృత్యుంజయా!

15 టం కాత్యుటంకా మరున్నేత్ర భంగాంగ
నాసంగతా! పాహి మృత్యుంజయా!

తా లీమహాపాళి కేళీతిరస్కార
కరాళనా ! పాహి మృత్యుంజయా !

16 డో లాయమానాంతరంగీకృతానేక
లాశ్యేశ !మాంపాహి మృత్యుంజయా !
థ కృధ్వనిధ్వాన డాహధ్వనిభ్రాంత
శత్రుత్వమాంపాహి మృత్యుంజయా !

17 ణా కార నేత్రాంత సంతోషితాత్మ
శ్రితానంద మాంపాహి మృత్యుంజయా !
తా పత్రయాత్యుగ్ర దావానలా సాక్షి
రూపావ్యయా ! పాహి మృత్యుంజయా !

18 స్థా ణోమురారాతి బాణోల్లసత్పంచ
బాణాంతకా! పాహి మృత్యుంజయా
దీ నావనాద్యంత హీనాగమాంతైక
మానోదితా! పాహి మృత్యుంజయా!

19 ధా త్రీధరాధీశ పుత్రీ పరిష్వంగ
చిత్రాకృతే ! పాహి మృత్యుంజయా !
నం దీశ వాహారవిందాస నారాధ్య
విందాకృతే ! పాహి మృత్యుంజయా ! ॥మృ॥

20 పా పాంధకార ప్రదీపాద్వయానంద
రూపా ప్రభో ! పాహి మృత్యుంజయా !
ఫా లాంబకానంత నీరోజ్వలన్నేత్ర
శూలాయుధా ! పాహి మృత్యుంజయా

21 బా లార్క-బింబాభ భాస్వజ్జటాజూటి
కాలంకృతా ! పాహి మృత్యుంజయా !
భో గీశ్వరాకల్ప యోగిప్రియాభీష్ట
భోగప్రదా ! పాహి మృత్యుంజయా !

22 మా ళిద్యునద్యూర్మి మాలాజటాజూటి
కాళిప్రియా ! పాహిమృత్యుంజయా !
య క్షేశ్వరాఖండ తజ్ఞానిధే ! దక్ష
యజ్ఞాంతకా ! పాహి మృత్యుంజయా !

24 రా కేందు కోటిప్రతీకాశ లోకాది
సృడ్వందితా ! పాహి మృత్యుంజయా !
లం కేశవంద్యాంఘ్రి పంకేరుహాశేష
శంకాపహా ! పాహి మృత్యుంజయా !

25 వా రీశతూణీర వందారు మందార
శౌరిప్రియా ! పాహి మృత్యుంజయా !
శ ర్వాఖిలాధార సర్వేశ ! గీర్వాణ
శర్వాపహా ! పాహి మృత్యుంజయా !

26 ష డ్వక్త్రతాత ! త్రిషడ్గుణ్య లోకాది
సృడ్వందితా ! పాహి మృత్యుంజయా !
సో మావతం సాతరంగేస్వయంధామ
సామప్రియా ! పాహి మృత్యుంజయా !

27 హా లానిగీర్ణోగ్ర హాలాహలాసహ్య
కాలాంతకా ! పాహి మృత్యుంజయా !

శా ణీధరాధీశ బాణాసనా పాస్త
శోణాకృతే! పాహి మృత్యుంజయా!

28 శ్రీ. త్ర్యంబు తేజోమరుత్త్వార్క సోమాత్మ
సత్యాకృతే! పాహి మృత్యుంజయా!
యీ శార్ప్రతాంఘ్రు మహేశాఖిలావాస!
కాశీపతే! పాహి మృత్యుంజయా!

మృత్యుంజయా! పాహి మృత్యుంజయా పాహి!
మృత్యుంజయా! పాహి మృత్యుంజయా
శంభోమహాదేవ! శంభోమహాదేవ!
శంభోమహాదేవ గంగాధరా! మృ॥

మృత్యుంజయో ముక్తిదాతా! అధ్యావోచదితిశ్శృతౌ
భవరోగనిమగ్నానాం భిషజ్మణిరితీరితః॥

నీవొక యింద్రజాలకుని నేర్పున సర్వ చరాచరంబులన్
గావ, సృజింపఁ ద్రుంప, హరి, కంజభవుండు, కపర్ది,నాగ,మా
యావృత నామరూపములనంది సదాచరియించు భక్త లో
కావన! నీమహత్త్వమహాహా! గుణింప వశంబె! ఈశ్వరా!
ఏమిది యింక దివ్య కృపనేలఁగ, నమ్మ "భవాని"ఁగూడి రా
వేమి, మహానుభావ! తడవేలనయా. భువిలోన నీవే నా
స్వామి వటంచునమ్మి, పదపద్మము లాశ్రయమంది, యెంతయు
న్నేమముతోడ నిత్యముఁను నిశ్చల భక్తిభజింప, శంకరా!
ఎంతటివాడ నిన్ను నుతియింప, భవన్మహిమమ్ము మున్ను నా
వంతయెఱుంగలేక, తొలిపల్కులె నిర్వచనమ్ముఁజేసె, స

ర్వాంతరవర్తి వీవని, మహామహితాత్మ ! యట్టైన నీకు నా
కింతయుఁగద్దె భేదము నహీనకృపన్ సెలవిమ్ము, శంకరా !
కోపమనాపయిన్, మదిని గోరి భజించినవారి వేనవేల్
పాపములెల్ల నొక్కత్రుటిఁబాపఁగలాఁడ వటంచు నేను నీ
దాపునఁజేరినాఁడ, వరదా ! కనుఁగొమ్ము ప్రసన్నదృష్టి, నీ
ప్రాపెగదయ్య ! నాకిహపరమ్ముల సౌఖ్యమొసంగ, శంకరా!
గురు సతిఁగూడె వీఁడనెడి కోపమొకింతయు లేకఁ బాపమున్
బరిగణనమ్ము సేయకఁ గృపామతివై ద్విజ రాజునిన్ సరా
సరిగ శిరమ్ముపై నిలుపఁజాలిన ధైర్యము నన్నుఁబ్రోవ నెం
దరిగొ వచింపుమయ్య ! సుజనావన ! శ్రీ నగజా మనోహరా!
పాతకముల్ హరించు, నెడఁబాయని సౌఖ్య మనుగ్రహించు,గ
ర్వాతిశయమ్ముఁద్రుంచు, హృదయమ్ముఁ బ్రశాంతముఁగాఁగ
నుంచు, స
ద్వ్రాతముతోడ సఖ్యమె తిరంబనిపించు, సనారతమ్ము సం
ప్రీతి ఘటించుఁ గష్టములఁద్రెంచు, భవత్పదభక్తి, శంకరా !

## శ్రీరామలింగాష్టకం

శ్రీమత్యుభయ రామాఖ్య క్షేత్రే క్షేత్ర పతిం విభుం
శివం శివకరం నౌమి సర్వలోకైక నాయకమ్

తద్భోజ్భవా ద్యఖిల దేవగణ ప్రసిద్ధం
బాలేందు మౌళి మశరణ్య శరణ్య మూర్తిమ్
చణ్డేశ్వరాది పరిషద్గణ సేవ్యమానం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

ప్రాలేయ శైలతనయా సమలఙ్కృతాఙ్గం
భస్మాంగరాగ సురభీకృత దివ్య దేహమ్
కాశ్మీర పఙ్క తిలకాయిత ఫాలనేత్రం
శ్రీరామ లిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

ఈశం కిశోర హాసనచ్ఛురితా ధరోష్ఠం
భోగీన్ద్ర భోగమణి దీపిత కాలకంఠమ్
మాలూర కోమల దళార్చిత పాదపద్మం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

రఙ్గ ద్వృషేశ్వర శతాఙ్గ మనాది మధ్యం
నిర్హేతుకం నిఖిల హేతు మనన్త మూర్తిమ్
వాచామ గోచర మశేష గుణాభిరామం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

కైలాసశైల శిఖరోజ్వల రత్నదీపం
కాత్యాయనీ హృదయ సారస చఞ్చరీకమ్
ఆర్తార్తిహార మభయ ప్రదమప్రమేయం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

సంసార ఘర్మ పరితాపిత కాలమేఘం
సర్వజ్ఞమూర్తి మపరాజిత మాదిదేవమ్
కల్యాణదం కనక చమ్పకదామ భూషం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

సీతాకరాబ్జ పరికల్పిత భద్రరూపం
రామ ప్రతిష్ఠిత మపార దయారసార్ద్రిమ్

ఇష్టార్థ కల్పతరు మాశ్రయిణా మజాన్డ్రే
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

లోకేశ్వరాది సురముఖ్య ముఖారవిన్ద
మార్తాణ్డ మణ్డల మకృత్రిమ వాగ్విహారమ్
సృష్టి, స్థితి, ప్రళయ, ఖేలన కృత్యలోలం
శ్రీరామలిఙ్గ మఖిలేశ్వర మాశ్రయామి

రామానుజాఖ్య రచిత స్తుతి రత్న మేత
ద్యే మానవాః ప్రతిదినం పఠితుం ప్రవృత్తాః
తేషాం దదాతు నిఖిలాని శుభాని శశ్వ
చ్ఛ్రీరామలిఙ్గ భగవాన్ గిరిజా సనాథః

## భగవద్భక్త భక్తి ప్రభావము

దైవబలమ్ములేకను విధాతయుఁగాల్కదపంగ లేఁడనన్
జీవుల మాటవేరె నిఁకఁజెప్పఁగనేల, సమస్తకార్యముల్
కావలెనన్న దైవకృపఁ గావలెఁగాని, స్వశక్తి లభ్యముల్
కావు ధరిత్రి, నెంతమొనగానికి నేన్వరికించి చూచినన్

భావాతీత గుణాధికుం, డవికళ బ్రహ్మాండభాండోదరుం,
డావిర్భూత చరాచరాత్ముఁ, డచలుం డాద్యుం, డమేయుం,
డజుం,
డీ విశ్వస్థిత కార్య కారణ చణుం, డీశుం డటంచెంచి, త
ద్దైవానుగ్రహపాత్రుఁడౌ నరున కేర్దైనన్ దృణప్రాయమే॥

వారక సర్వసంపదలు వర్ధిలు చున్నను, పూర్వజన్మ సం
స్కార బలమ్ములేక, నరజన్మను శైవ పదాంబు జార్చనే
వారికి కల్గునా? జగతిపైఁ జనియింప నిఁకెన్ని నేర్చినన్,
దారక మద్దిరో, యిది (పదార్థము) యదార్థమెఱింగిన వో
పరార్థమున్

ఎంతయు భోగభాగ్యము లహీనముదమ్ముసు గూర్చ
బాంధవుల్
చెంత మెలంగుచున్నను, విశేషముదమ్మిడు పుత్ర పుత్రికా
సంతతి కల్గియున్నఁ గడు సౌఖ్యములన్ దనియంగఁజేయు, స
త్కాంతలభించినన్ భువిని, దైవకటాక్షముతో సమానమా?
కలిమి బలమ్మునన్ భువి నఖండ సుఖమ్ముల నోలలాడి, యా
వలఁ బరసౌఖ్యదూరుఁడయి బాధలఁ గుందుట కంటెమర్త్యుఁడా
కలిమి గలట్టినాడె, మది గర్వమొకింతయు లేక, భక్తి చె
న్నలరఁగ, దైవకార్యముల యందునఁ బాల్గొన, ధన్యుఁడౌ
సుమా,

## రుద్రాష్టకమ్

నమామీశ మీశాన నిర్వాణరూపమ్
విభుం వ్యాపకం బ్రహ్మవేదస్వరూపమ్
అజం నిర్గుణం నిర్వికల్పం నిరీహం
చిదాకాశ మాకాశ వాసం భజేహమ్

నిరాకార మోంకారమూలం తురీయం
గిరాజ్ఞానగోతీతమీశం గిరీశమ్

కరాళం మహాకాలకాలం కృపాళుం
గుణాగార సంసారసారం నతోహమ్

తుషారాద్రి సంకాశ గౌరం గంభీరం
మనోభూత కోటిప్రభా శ్రీశరీరమ్
స్ఫురన్మౌళి కల్లోలినీ చారుగంగా
లసద్భాల బాలేందు కంఠే భుజంగా

చలత్కుండలం శుభ్రనేత్రం విశాలం
ప్రసన్నాననం నీలకంఠందయాళుమ్
మృగాధీశ చర్మాంబరం ముండమాలం
ప్రియంశంకరం సర్వనాథం భజామి

ప్రచండం ప్రకృష్టం ప్రగల్భం పరేశం
అఖండం అజంభానుకోటి ప్రకాశమ్
త్రిథాశూల నిర్మూలనం శూలపాణిం
భజేహం భవానీపతిం భావగమ్యమ్

కళాతీత కళ్యాణ కల్పాంతకారీ
సదాసజ్జనానంద దాతాపురారీ
చిదానంద సందోహ మోహాపహారీ
ప్రసీద ప్రసీదప్రభో మన్మథారీ

నయావత్సతీ నాథపాదారవిందం
భజంతీహలోకే పరేవా నరాణామ్
నతావత్సుఖం శాంతి సంతాపనాశం
ప్రసీదప్రభో సర్వభూతాధివాసమ్

నజానామి యోగం జపం నైవపూజాం
నతోహంసదా సర్వదాశంభుతుభ్యమ్
జరాజన్మదుఃఖౌఘతా తప్యమానం
ప్రభోపాహి ఆపన్నమామీశ శంభో

రుద్రాష్టక మిదం ప్రోక్తం విప్రేణ హరతుష్టయే
యే పఠంతి నరాభక్త్యా తేషాం శంభుః ప్రసీదతి

శంకరస్య చరితాకథామృతం చంద్రశేఖరగుణానుకీర్తనం
నీలకంఠ ! తవపాదసేవనం సంభవంతు మమజన్మ జన్మని

ఈఁగదె పాదనీరజములెప్పుడు భక్తిభజించుచిత్త, మీ
వీఁగదె నీ పదార్చకుల నెల్లర నేస్తమొనర్చుబుద్ధి, నా
కీఁగదె జీవకోట్లయెడ నేకమనంబలరారు కూర్మి, నీ
వీఁగదె యింగునందు సుఖమేర్పడ, శ్రీనగజా మనోహరా!

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తా సుఖినో భవంతు

కాలేవర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః ॥

అపుత్రాః పుత్రిణ స్సంతు పుత్రిణ స్సంతు పౌత్రిణః
అధనా స్సధనా స్సంతు జీవంతు శరదాం శతమ్ ॥

ఆత్మాత్వం, గిరిజామతిః, పరిజనాఃప్రాణా, శ్శరీరంగృహం
పూజాతే విషయోప భోగరచన నిద్రాసమాధి స్థితిః
సంచారః పదయో ప్రదక్షిణ విధిః స్తోత్రాణి సర్వాగిరః
యద్యత్కర్మ కరోమి తత్త దఖిలం శంభో! తవారాధనమ్

కరచరణ కృతంవా, కర్మవాక్కాయజంవా
శ్రవణ నయన జంవా, మానసంవాపరాధమ్
విదిత మవిదితంవా, మానసంవాపరాధం
శివ శివ కరుణాబ్ధే శ్రీమహాదేవ! శంభో!

యత్కృత్యం తన్నకృతం
యదకృత్యం కృత్వైవ త్తదా చరితమ్
ఉభయోః ప్రాయశ్చితం శివ !
తవ నామాక్షరద్వయోశ్చరితమ్

శివ శివేతి, శివేతి, శివేతివా భవ! భవేతి, భవేతి, భవేతివా
హర! హరేతి, హరేతి, హరేతివా భజమనశ్శివమేవ నిరంతరమ్॥

శరణం తరుణేందు శేఖరః శరణంమే గిరిరాజ కన్యకా
శరణం పునరేవతావుభౌ శరణంనాన్యదుపైమి దైవతమ్

తదేకంభజా మస్తదేకం స్మరామః
తదేకం జగత్సాక్షిరూపం నమామః
తదేకం నిధానం నిరాలంబ మీశం
భవాంభోధిపోతం శరణ్యం వ్రజామః
సంసార సర్పదష్టానాం జంతూనా మవివేకినామ్
చంద్రశేఖర పాదాబ్జ స్మరణం పరమౌషధం.

1. అసతో మా సద్గమయ
2. తమసోమా జ్యోతిర్గమయ
3. మృత్యోర్మా అమృతంగమయ

హరిఓం తత్సత్. పరమేశ్వరార్పణ మస్తు.

కీర్తన, (16) భైరవి రాగం = ఝంపెతాళం

పల్లవి. మంగళం పార్వతీ రమణాయ శ్రీమతే
మంగళం రమణీయ మూర్తయే తే
మంగళం చంద్రార్ధ మకుటాయ శ్రీశైల
వాసాయ భ్రమరా మనోహరాయ ॥జయమంగళం॥

2 భుజగేంద్ర హారాయ పుణ్యస్వరూపాయ
త్రిపురాసురాది దానవహరాయ
భుజగశయనాద్యఖిల దేవేశవినుతాయ
గంగాధరాయ శివ శంకరాయ ॥జయమంగళం॥

3 సకలజగదానంద రూపాయ దివ్యాయ
సచ్చిదానందాయ శాశ్వతాయ
సకల భక్తాన్వయా ధారాయ శర్వాయ
కామ సంహారణాయ మృగధరాయ ॥జయమంగళం॥

శ్రీ శివాఖ్యాయ నమః

(ధ్యానము)

కల్యాణి రాగము = ఆదితాళము

పల్లవి. శ్రీసదాశివపదాంభోజములను
సేవింపవే మనసా! అనారతము నిజభక్తి ॥శ్రీ

అ.పల్లి॥ దాసజనుల దయనేలు దొరయనుచు
వాసిఁగాంచు శ్రీశైల శిఖర నిలయుఁడగు ॥శ్రీ॥

చర॥ సకల జీవసృష్టి స్థితిలయముల
సలుపఁగఁదాఁ గర్త యగుచు భాసిలు

సూ॥ సకలేశ్వరుఁ డవ్యయుండ జేయుఁడు
సర్వసాక్షి సర్వజ్ఞుండనఘుఁ డగు ॥శ్రీ॥

చర॥ పరమ భక్తులకు వరము లొసఁగనీ
భ్రమరాంబ మల్లికార్జునుఁడన
సురచిర నామముతో గహిఁగాంచు శ్రీ
సోమశేఖరుదా ధాకృష్ణ వినుతపదాంబుజుని ॥శ్రీ॥

స్తుతి ప్రసూనము

వామాంకమున గౌరి వసియింప నందికే
శ్వరుఁడు భాసిల పురోభాగమందు
దక్షిణాంకము గణాధ్యక్షుండ ధిష్టించి
కూర్మి నెంతయు ముద్దుఁగొలుపుచుండ
నారుమోములసామి వీర భద్రుండును
పార్శ్వద్వయిన్ నిల్చి ప్రస్తుతింప
వైకుంఠ పతివెన్క భాగమందలర, నా
రదమౌని కీర్తింప రాగఫణితిఁ

జండ, భృంగి, సప్తఋషులున్ సకల మునులుఁ
బద్మభవుఁడాది దేవతా వారమెల్ల

భావ మలరఁ సంసేవింపఁ బరమ కృపను
దనరు గౌరీపతిని భక్తిఁదలఁతు మదిని

నమ్మినవారి కెల్లపుఁ డనంత సుఖమ్ములొసంగి ప్రోచుభా
రమ్ము వహించితీవని ధరన్ విబుధోత్తములాడు వేదవా
క్యమ్ముల వీనులార విని, యాశ్రయమందితిమయ్య! నీదుపా
దమ్ముల, నమ్మదమ్మున సదా మము బ్రోవు ముమా
మహేశ్వరా!

సత్ప్రవర్తన కల్గి చరియింపవలెఁగాని
నభిమానమున కింత హాని కలదె!
ధనమున్నవరకె తృప్తిని చెందవలెఁగాని
నరయ వేరొండు భాగ్యమ్ము కలదె!
పలికి బొంకని దీక్ష నలరార వలెఁగాని
సృష్టి నన్యంబౌ ప్రతిష్ఠ కలదె!
పరమేశ్వరుని నమ్మి భజియింప వలెఁగాని
యిమ్మహీస్థలి నసాధ్యమ్ము కలదె!
ఎన్న నివి యన్నియును బండిసున్నయైన
నెంతసిరియున్న నరునకా వంతసుఖముఁ
గలుగ నేరక, సంసార జలధిమునిఁగి
తుదకు నిహ పరసౌఖ్య విదూరుఁడగును

శ్రీకరం బఖిల సౌఖ్యాకరంబగు నిద్ది!
మహినెన్న భక్త సమాజ మొకటె
ధనమున్న ఫలమీయఁదగు సాధనం బిద్ది!
కలిలోన దైవ కైంకర్య మొకటె

చిత్తశుద్ధి నొసంగ నుత్తమ స్థితియెద్ది ?
భక్తశేఖరుల సంబంధ మొకటి
భవరోగముల మాన్ప భువి నౌషధం బెద్ది?
మహితశ్రీ, శివ, రామ, మంత్ర మొకటి

సర్వ సంసార తారకాశ్రయ విభూతి
దాయకంబన; హరి, హర, తత్త్వ మొకటి
సర్వ భవబంధ విచ్ఛేదశక్త భవ్య
తర మహామంత్ర మన నాత్మ తత్త్వ మొకటి

ధర దృఢ భక్తి నెవ్వఁడు స్వతంత్రత నీజగమెల్ల నేనయై
వరలుచు నుండునంచుఁ బరిపక్వ మనస్థితినమ్మి సన్ను లో
మరువక యున్నవాని ప్రియమారఁగఁ జూతు నంటన్న నీశువా
క్స్మరణియె సర్వ భక్తజన సంతతి కాశ్రయమౌఁ దిరమ్ముగన్

★

శ్రీ శివాభ్యాం నమః

# శ్రీ సదాశివ ప్రభుత్వ సేవ

## గురు ప్రార్థన

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

## గణనాథ స్తుతి

అగజానన పద్మార్కం గజానన మహర్నిశమ్
అనేకదం తం భక్తానా మేకదంత ముపాస్మహే

## సరస్వతీ స్తవము

శరదిందు వికాస మందహాసాం
స్ఫురదిందీవరలోచనాభి రామా
మరవిందసమాన సుందరాస్యా
మరవిందాసన సుందరీ ముపాసే

## మహేశ్వర స్తుతి

హృత్పుండరీకాంతరస న్నివిష్టం
స్వతేజసావ్యాప్త నభోఽవకాశం

అతీంద్రియం సూక్ష్మ మనంత మాద్యం
ధ్యాయే త్పరానందమయం మహేశమ్

అనియిటు ధ్యానమున్ జలిపి యాత్మను, శ్రీ భ్రమరాంబ మల్లికా

ర్జునుల సువర్ణసంఘటితరత్న విశేష వినూత్న శోభలం
దనరెడు పీఠమందుఁ బ్రమదమ్మున భక్తసమాజ సభ్యులె
ల్లను దరిసించి, యెంతయు విలక్షణ భక్తి భజింపఁగావలెన్

నాయికి రాగము — మిశ్రచాపు

పల్లవి॥ దొరవలెఁ గూర్చున్నాడు శ్రీ
గిరిధాముఁడితఁడేమో చూడుము ।దొ।

అ.ప.॥ కరమర్థి బ్రహ్మాది సురముఖ్యులానంద
భరితులౌచుఁ బ్రమథ వరులతో సేవింప

మిశ్ర॥ సురుచిర ఫణాగ్రమణి రంజిత
వరభుజగ రుద్రాక్ష హారము
లురమున మెఱయ, భ్రమరాంబ మది
మురియుచును వామాంకమందలర ।దొ॥

చర॥ పావనమౌ గంగా దేవి ముదమునఁ గేశ
పాశమునందుఁ దనర

హా॥ భావమలరఁగను శశి భాసిల్ల శిరమందు
శ్రీ వెలయ కరి చర్మ చేలమ్ము ధరియించి

మిత్ర॥ సావధానముగ నాశ్రితులను
సాకఁబూచవ్వరమ్మున మే
ల్లావు తెరఁగంగ రంజిలు, రా
ధాకృష్ణ పూజిత పదాంబుజుఁడు ॥దా॥

హైమవతి నీవు నేక సింహాసనమున
స్వర్ణ నిభ దివ్య దేహులై భాసిలంగఁ
గంటి, మత్పూర్వ జన్మ సంస్కారమే మొ!
మల్లికార్జున దేవ! సంపన్న భావ!

## ప రా కు లు

1 శ్రీమదఖిల లోకాశ్చర్యకర దుష్టజన
భయంకర మహాట్టహాసా! ।బ।

2 సనకసనందన సనత్కుమార సనత్సుజాతాది
మహాయోగీశ్వర
మానస సరోవర విరాజమానరాజీవ రాజహంస! ।బహు।

3 శ్రీమదష్టోత్తర శత విజయశూర పద్మాసుర తారకాసురాది
దైత్యప్రాణాపహరణ సమర్థకుమార జన్మ
హేతుభూత! ।బహు।

4 నందీశ్వర భృంగీశ్వర చండేశ్వరాది సకల ప్రమథగణ
పరివేష్టిత జగన్మంగళ స్వరూపా! ।బహుపరాక్।

5 గంగా నదీతీరవాస విశాలాక్ష్యన్నపూర్ణాంబా సమేత
శ్రీకాశీ విశ్వనాథస్వామిన్ మహాప్రభో ।బహుపరాక్।

6 సకల లోకా నర్థకర దుష్కార్య హరణ తత్పర! ।బ।

7 ప్రళయకాలాభీల ప్రచండ తరానల శిఖా జాజ్వల్యమాన ఫాలలోచన! ।బ।

8 షడానన లంబోదర మహాభైరవ వీర భద్రాది మహా వీరజన మానసోల్లాసా! ।బ।

9 శ్రీ శీతాచల కుమారీ సహిత! రజతాచల శిఖరాగ్ర విహార కౌతూహల వృషభేంద్రవాహా! ।బ।

10 నిరంతర హరిహర చరణ సరసిజ సేవాపరాయణ శ్రీ సనాతన భాగవత భక్తజన జేగీయమాన పవిత్రచరిత్రా! ।బహు।

11 శ్రీ శ్రీశైల విహార భ్రమరాంబా సమేత శ్రీ మల్లికార్జున స్వామిన్ మహాప్రభో! ।బహుపరాక్।

శ్రీ సదాశివ ప్రభుత్వ సేవాయాం ప్రబోధానంతరం
షోడశోపచార పూజా మవధారయ

శ్రీ కరంబై వినిశ్చల స్థితిఁజెలంగు
పాలకడలి నివాత దీపమ్మువోలె
నంతటను వెల్గు నిన్ను ధ్యానింతు మభవ!
"సహజకవి" హృన్నివాస! శ్రీశైలవాస!

దర్బారు రాగం — మిశ్రగతి

పల్లవి। శ్రీశైలవాసా! రక్షింపుము మమ్ము
చిత్త సంశుద్ధి ధ్యానింతుము శంభో! ।శ్రీ।

అ. వ। భాసురగాత్ర నేను దోసిలొగ్గితిమి స
క్రోశదయఁ జూడుమా దోసము హరియించి

మిశ్ర। ఈశ! త్రిపురాసురాద్యసురవి
నాశ! కరశూల నిర్జితయమ
పాశ! భాను సహస్రసరుచి సం
కాశ! పరమేశ! అంబరకేశ! ।శ్రీ।

చర। అనుపమాన భాగ్యముల కాశ్రయుమగుచు
వినుతిఁగాంచి భువిని

హె। కనుఁగొన నటు నిటు కదలని యలలతోఁ
దనరు కడలియు గాలి తగులకున్న దీపం

మిశ్ర। బనఁదగిన కాంతి లోకములం
దున నెందుఁగన సందులేకను
మన మలర భాసిల్లు నాశ్రిత
జనపక్ష! సకలభువనాధ్యక్ష! ।శ్రీ।

చర। కలిబాధలను చిక్కి కలతఁజెందెడు మాన
వుల నెల్ల నుద్ధరింప

హె। లలితమైన భూకైలాసంబనఖ్యాతి
విలసిల్లు శ్రీగిరి నిలయుఁడవై వెలసి

మిశ్ర॥ జలజభవుఁడాది సురలనయముఁ
గొలువ "శ్రీ భ్రమరాంబ" తోడుగ

విలసిల్లు మల్లికార్జునదే
వా! భక్త, రాధాకృష్ణ వినుత, |శ్రీ|

సకలము ధరించి బొజ్జలో సర్వసాక్షి
వగుచు జగములఁ బాలించు నిగమ వేద్య!
ఇమ్ముగ నొనర్తు నావాహనమ్ము మదిని
సహజకవి హృన్నివాస ! శ్రీశైలవాస!

కమాన్ రాగము = త్రిశ్రగతి

పల్లవి| ఆవహింపుమయ్యా! శంకరా! నాయాత్మపీఠి |నావ|

అ.పల్ల| ఆవహింపు మయ్యా దేవ! దేవీ పరివారముతో
భావమలర నీమృదుపద సేవఁజేసి తరియింతును |ఆవ|

చర| ఎల్లజగము లుదరమందు నుల్లసిలఁగఁదాల్చి సతము
చల్లఁగ రక్షించునుమా వల్లభ! శ్రితజన రక్షక! |ఆవ|

చర॥ ప్రాపు నీవటంచు నమ్మి దాపుఁ జేరితిని మహేశ!
రాపు సేతువేలరమ్ము రాధాకృష్ణార్చితపద! ॥ఆవ॥

నాకభూలోక పాతాళ లోక జీవ
నికర హృదయ స్థితుండవౌ నీకుఁగూర్తు
నాత్మ సరసీరుహమ్ము సింహాసనముగ
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

బిలహరి రాగము — ఖండగతి

పల్లవి॥ రత్నసింహాసనము రమ్మిదే నామది నవ ॥రత్న॥
అ.పల్ల॥ నూత్నమహా బహుజన్మ యత్నఫలమిది శివ! నవ ॥రత్న॥

చర॥ సకలాంతరాత్మవై ప్రకటముగ భాసిల్లు
అకలంక చరిత! నీ డక నవధరింపుము నవ ॥రత్న॥

చర॥ ప్రమథాది దేవ బృంద ముఁగూడి నిజభక్తిఁ
దమిఁదీరఁ గొలుచు రా ధాకృష్ణనుతపద! నవ ॥రత్న॥

త్ర మముఁ దొలఁగించి దీన సంతతిని బ్రోచు
నభయముద్ర విరాజిత హస్తమునకు
నర్ఘ్యమిదెఁ గొమ్ము సకల లోకాధి నాథ!
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

సౌరాష్ట్రరాగము — అటతాళం

పల్లవి॥ ఆదిదేవ! అర్ఘ్యం బిదెంగొనుమా
సాదరమున నీ యభయకరమునకు ॥ఆ॥

అ. ప॥ వేదవేద్య! నీ పాదభక్తులము
మోదమొప్పఁగ న్గొనుమోదయాబ్ధీ ॥ఆ॥

చర॥ దీనజను లానం దింపనెమ్మదినీ
పూని దీక్షనీ భువిలోన నీవు

హె॥ లేనిచోటులు లేకనంతటను
శానవత్తు భ ర్గా! దుర్గానాథ! ॥ఆ॥

చర॥ నారదాది ముని వారమెల్లపుడు
చేరికొల్వ పదవారిజములను

నేరమెంచక నేలిన జగదా
ధార! రమ్ము, రా ధాకృష్ణ వినుత! ॥ఆ॥

న తనిలింప శిరస్థ శోభిత కిరీట
రత్న బహుకాంతి పుంజ విరాజమాన
పాద నీ రేజములకు సుపాద్య మిదియె
సహజ కవి హృన్నివాస! శ్రీశైలవాస!

౩౦ ఝూంటి రాగము — చాపుతాళం

పల్లవి॥ ఆద్యుఁడౌ శివ! నీపదములకు
పాద్యమిదెఁ గొనుమా సృష్టికి ॥నా॥

అ. పల్లి॥ పాద్యమదెఁ గొనుమా! ఆగమ
వేద్య! దయఁగనుమా! సృష్టి ॥నా॥

చర॥ మేటి రత్న సువర్ణఖచిత కి
రీటములఁదాల్చు, (అనుపమ) కి
రీటములఁ దాల్చు, నిర్జర
కోటినుతిఁగొల్చు, సృష్టికి ॥నాద్య॥

చర॥ కల్లజీవుల నేల భువనము తెల్లఁదిరిగితివి, (అరయ) భువనము
తెల్లఁదిరిగితివీ, నీనిలు వెల్లఁబడలితివీ సృష్టికి ॥నాద్య॥

చర॥ కాలపాశముఁ ద్రెంచి ముసు ముని
బాలు నేలోఁనవా! (దుర్జయ)
బాలు నేలోఁనవా? దివ్య కృ
పాలవాల! భవా! సృష్టికి ॥నాద్య॥

చర॥ జిష్ణుతా నిజభక్త హృదయ, వి
తృష్ణఁదీర్తుగదా! (శాత్రవ) వి
తృష్ణఁదీర్తు గదా? రాధా
కృష్ణ వినుతపదా! సృష్టికి ॥నాద్య॥

భావమలర గంగానదీ పావనోద
కంబుఁగొని తెచ్చితిమి, భ్రమరాంబఁ గూడి
రమ్ము సర్వేశ! యభ్యంగనమ్ముసేయ
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

ఆనంద భైరవి రాగము — మిశ్రగతి

పల్లవి॥ గంగోదకమ్ము సారంగపాణి! సర్వ
మంగళతోఁ గొనుమా! ॥గం॥

అ. ప। అంగజారి! భక్త పుంగవులాత్మ ను
ప్పొంగఁ దెచ్చితిమ భ్యంగనమ్ముసేయ

మిశ్ర। నింగిఁదుంగ తరంగ గతులఁ జె
లంగుచును ప్రవహించు బుధహృద
యంగమంబగు తీర్థరాజమ
నంగ నూర్జితయశమ్మున నలరు గం॥

చర॥ మనసు రంజిల్లమీా తనువు లత్యంత చి
ద్ఘన మాచుఁదనరంగను, పరిమళద్రవ్య
జనితమా పన్నీటను, పరిపూర్ణమా
కనక కుంభములతోను, మంగళవాద్యం
బనువుగ మ్రోయగను తెచ్చితిమిటకు

సా॥ చనుదెంచి ముద మొప్పఁ గను హార్మ్యమీఁదఁ గై
కొనుఁడు సేతుము సేవఁ దనివ , నిగమో క్తి

మిశ్ర॥ ఘనభక్తి తత్పరత నభిషే
కముఁ జేసి మీపాదతీర్థం
బును గ్రోలి ధన్యులౌదుము కృపఁ
గనుఁగొమ్ము, రాధాకృష్ణవినుత ! ॥గం॥

గరళమును మ్రింగి లోక రక్షణముకొరకు
వాసిఁగొన్న దిగంబరస్వామి ! కొనుమ
మహిత కమనీయ వస్త్ర యుగ్మమ్ము నిదియె
సహజకవి హృన్నివాస ! శ్రీశైలవాస !

సురటిరాగము — త్రిశ్రజాతి త్రిపుట

పల్లవి॥ నీలలోహిత! వస్త్రయుగ్మమిదే శ్రిత
పాల! కొనుమో ।నీల।

అ.పల్లవి॥ శూల నిర్జిత కాల! త్రిభువన
పాల! దివ్య కృపాలవాల! ।నీల।

చర॥ దేవదానవు లబ్ధిఁ ద్రచ్చఁగను, విషముద్భవింపఁగ
భావమునఁ గడు భీతిదోఁపఁగను, నిజభక్తినో మహా
దేవ! కావుమటంచు వేడఁగను, నీ వేగ గరళము
నీవెఁగొని కంఠమున నిలుపఁగను, బ్రహ్మాది విబుధులు

సా॥ దేవ! యీభువనాదిదైవం
బీవని నుతింపఁగ దిగంబర

భావమున మైమరచు, కృపా
స్వభావ! రాధాకృష్ణనుతపద! ॥సీ॥

వ సుధ యజ్ఞాది క్రియలఁ బ్రవర్తిలంగ
మాకుమూర్తుల కలియుఁదా మూల మనఁగ
ఖ్యాతిఁగాను నాగ యజ్ఞోపవీత మిదియె
సహజ కవి హృన్నివాస! శ్రీశైలవాస

కమాచి రాగము — చాపుతాళం

పల్లవి॥ యజ్ఞోపవీతంబిదే నందు మఖలజ్ఞా! ॥యజ్ఞో॥

అ.పల్ల॥ అజ్ఞాన హరణ! వివిధ జ్ఞానమూలమా
యజ్ఞాది క్రియలందుఁ బ్రజ్ఞావంతునిఁ జేయు ॥యజ్ఞో॥

చర॥ మాకు మూర్తులొకటఁ గూడఁగూడలినా, నీ
రేకులోకములఁగొని యూడఁగ రహిఁగాంచు ॥యజ్ఞో॥

చర॥ విసపుఁ గోరలఁ గసిచే బుసబుస లాడెడు
సిసలౌ పాపజందెము లెసఁగఁదాల్చిన సామీ ॥యజ్ఞో॥

చర॥ ఆర్తినై హృదయ విస్ఫూర్తి నలరెడు భక్తిఁ
గీర్తించు శ్రీరాధా కృష్ణ మానసవర్తీ! ॥యజ్ఞో॥

త రణి పశ్చిమాంబుధిఁ గ్రుంకు తరుణ మందు
తాండవ మొనర్చ నలసిన తనువునకిదె
సార నీహార ఘనసార చందనమ్ము
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస

శ్యామరాగము — ఆదితాళం

పల్లవి॥ గంగాధర। హర। గౌరీరమణా!
సంగ రహితముని పుంగవసేవిత! ॥గంగా॥

అ.పల్ల॥ అంగజారి! సర్వాంగ సుందరా!
లింగరూప! గో రాజతురంగా! ।గంగా।

చర॥ డమరకమున తక ధిమికిట యను శ
బ్దములు వెలువడఁగఁ బ్రమథగణములతో

హె॥ క్రమముగను తాండవము సలిపిన నీ
శ్రమ తీరఁగ గంధమిదేఁ గొనుమా ॥గంగా॥

చర॥ మన మలరఁగనీ తనువున కనువగు
ఘన పరిమళమునఁ దనరు మృగమదము

హె॥ పునుగు జవ్వాది పనరు నగరు చం
దన మిదేఁగొను రాధాకృష్ణవినుత! ।గంగా।

భవ విషాద దరిద్ర జీవన సముద్ర
తరణ సంకల్ప్రాణి సంతానరక్ష!
చంపకోత్పల కుందపుష్పములఁ గొనుమ!
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

ముఖారిరాగము — అటతాళం

పల్లవి॥ పూజసేయరే! పురహరుఁ బూల ।పూజ।

అ.పల్ల॥ పూజసేయరె గిరి రాజకుమారితో
రాజిల్లు నట్టిరే రాజమరాళి పదములఁ ।పూజ।

చర॥ తుంటవిల్తుని కంటి మంటను కాల్చునము
క్కంటిని ములు గో రింట పూలనేడు ।పూజ।

చర॥ తమ్మి చూలి మది నమ్మి భజింప వ
రమ్మిడు సామిని తుమ్మిపూలనేడు ।పూజ।

చర॥ పాల సంద్రమునను కాలకూటముఁ బుట్ట
లీలఁగఁ గ్రోలిన నీల కంఠు మల్లెలఁ ।పూజ।

చర॥ నేమముతోఁ గొలువ ప్రేమఁ జూచి ప్రోచు
సామిని ప్రియభక్త రామకృష్ణవరదుఁ ।పూజ।

క. మ్ము సాంబ్రాణి మృగమద కలిత మగరు
పుసుగు జవ్వాది గుగ్గిలంబును నమోఘ
పరిమళద్రవ్య జనిత ధూపమ్ముఁ గొనుమ!
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

నాయికి రాగము — మిశ్రచాపుతాళము

పల్లవి॥ ధూపముఁ గైకొను మధవా! మా
పాపముబాపు సదాశివ!

అ.పల్లవి॥ లోపము లెంచక రేవతిఁ దాల్చిన
శ్రీపతినుత! గిరి రాట్పుత్రితో నగరు ।ధూప।

చర॥ సురవార తరుణులు కరభూషలు మ్రోయ
మురియుచు నొసఁగెడు పరిమళమౌ సాంబ్రాణి ।ధూప।

చర॥ మహిని పేటేరు గ్రామమున భ్రమరాంబతో
రహిఁగాంచు మల్లీశ రామకృష్ణనుత సర్వేశ! ।ధూప।

త్తమ విలక్షణ కాంతిచేతను జగమ్ముఁ
బాలన మొనర్చు రవిశశి పావకులను
భాసిలంజేయు దేవ! దీపమ్ముఁ గొనుమ
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

మధ్యమావతి రాగము — చతురశ్రగతి

పల్లవి॥ దీపమియ్యదేఁ గొనుమో దేవ! దీనజనావన! ।దీప।

అ.పల్లవి॥ దీపమ్ముఁగాంచి సకల ద్వీప భక్తుల హృదయ
తాపమ్ములెల్లఁ బాపి నీ పదము లొసఁగ దివ్య ।దీప।

చర॥ భువనమ్ములు వెలుఁగజేయు రవి శశి పావకులను
ప్రవిమలమైన కాంతి భాసిల్లజేయు స్వామి! ।దీప।

చర॥ అజ్ఞానమనెడు గాఢాంధకారము నణచి
సుజ్ఞాన మను వెలుగుఁ జూపంగనేడు గోఘృత ।దీప।

చర॥ తనువనే ప్రమిదలోన
మనమనే వత్తివేసి
ఘనభక్తి యను తైలమునఁ
దనర, గురుబోధను వెలుఁగు ।దీప।

చర॥ కామసంహరణ! నిగమ
స్తోమ సన్నుత! శ్రీగిరి
ధామ! భ్రమరాంబా మనోభి
రామ! కామకృష్ణ వినుత! ।దీప।

సర్వజీవులు బ్రతుకంగ నుర్విలోన
మధుచుల సృష్టిఁజేసితి, సకల మెఱిఁగి
వేద ధర్మోక్తి విధిని నైవేద్య మిదుదు
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

తోడిరాగము — రూపకతాళము

పల్లవి॥ ఆరగింపు మీవేళ ఆదిదేవ జననితోడ నీ ।వార।

అ.పల్ల॥ సారమైన ఫలరసముల
కోరుకొబ్బరి పంచదార పా ।లార।

చర॥ పంచభక్ష్య పాయసముల నుంచినాము మధుచులతో
పంచవక్త్ర సదాశివ! పంచప్రాణా హుతులతో ।నార।

చర॥ శ్రీమహేశ! చిద్విలాస! శ్రీగిరి భ్రమరాంబికేశ!
కామవిజితసంకాశ! రామకృష్ణ హృదయవాస! నీ ।వార।

వహా నిత్యైశ్వర్యదాత! యెంతేని భక్తిఁ
బోకలాకులు పచ్చకప్పురము జాజి
ముత్తెపుం బొడిఁగలుగు తాంబూలమిదియె
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

దర్బారురాగము — మిశ్రచాపుతాళము

పల్లవి॥ విడెముఁ గొనుమిదె శ్రీశైలేశా!
మమ్ము, విడకుము భ్రమరాంబికేశా! ।వి।

అ.పల్ల॥ పరమ భక్తిని నాగ వల్లీ దళములతో, రుచి
కరమైన పచ్చి పోకలతోడ నిచ్చేటి ।విడెము।

చర॥ ఎంచి కాచు కొబ్బరి మంచియేలకులుఁ గా
లించి లవంగాలు మించు దాచిలి నొసఁగు |విడెము|

చర॥ సోమ శేఖర! నిన్ను ప్రేమఁ బూజించు శ్రీ
రామకృష్ణుని హృదయ కామితములుఁదీర |విడెము|

జగముల సృజింపఁ బోషింప సంహరింప
వివిధ మూర్తుల విలసిల్లి వినుతిఁగాంచు
రాజ శేఖర! కొనుము నీరాజనమిదె
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

సారంగరాగము — త్రిశ్రగతితాళము

పల్లవి॥ రాజమౌళి కొనుమిక నీ రాజనంబిదే నీకు |రాజ|

అ.పల్ల॥ రాజదమల తేజ! విబుధ
పూజిత మృదుపదసరసిజ! |రాజ|

చర॥ జగములను సృజింపఁ బెంప
సంహరింపఁ గర్తవునై
తగినరీతి వివిధ మూర్తు
లగుచు వెలయు నిగమవేద్య! |రాజ|

చర॥ వరమణి రంజిత పన్నగ
ధర! గంగాధర! శంకర!
హర! భవభయహర కరుణా
కర! రాధాకృష్ణవినుత! |రాజ|

నాయకి రాగము — మిశ్రచాపుతాళము

పల్లవి॥ నీరాజనం దర్శయ నీలకంఠ! ॥నీరాజనందర్శయ॥

అ.పల్ల॥ నీరజ బాంధవ! నీరజసంభవ!
నీరజనాభసుర నికరపూజితాగమసం

మిశ్ర॥ చార! ఫణిపతిహార! పావవి
దూర! త్రిపుర విదార! యోగవి
చార! సకలాధార! భోగశరీర!
నిర్జితమార! కర్పూర ॥నీరాజ॥

చర॥ కాలకాల! రజతశైలవాస! హర! హాలాహల భక్షక!

హె॥ బాల చంద్రధర! లాలితహిమగిరి
బాల! రామకృష్ణపాల! శివ! గజచర్మ

మిశ్ర॥ చేల! కరధృతశూల! డమరుక
పాల! మునిజనపాల! త్రిపుండ్ర
ఫాల! త్రిభువనజాల నటనవి
లోల! భువి శ్రీశైల పరిపాల! ॥నీరా॥

వ॥ జగమ్ముల వాఙ్మయమ్మును సృజించి
అ-ఇ-ఉ-ణాదిగ సూత్ర మంత్రార్థములను
బోధఁజేసితి, కొను మంత్రపుష్పమిదియె
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

కాంభోజిరాగము — అటతాళము

పల్లవి॥ శేష విభూషణ! బుధవినుత!
ప్రదోష తాండవఖేలన! సదాశివ ఆది ॥శే॥

అ, ప। దోషరహిత! మౌనివేష! మృదు మధురసం
భాష! దివ్యమంత్ర పుష్పంబిదే గొనుమాది ।శేష।

చర। ఈ రేడు భువనములందు
వాఙ్మయమున కా ధారుడవీవెనందు

హే। రేరాజమౌళి! తని వారమోయింప, డమ
రారవ భవ అ-ఇ-ఉ-ణాది సూత్రములై, వల

మి॥ రారెగడ, శ్రుతి స్మృతి శాస్త్రా
ధారమై సర్వలోక వ్యా
పార సరళికి యోగ్యమై తిపు
రారి! రాధాకృష్ణవినుతాది! ।శే।

సాయకి రాగము — తిశ్రగతితాళము

పల్లవి। మంత్రపుష్పమిదే గొనుమ
మహాదేవ మృడానీధవ ।మం।

అ. ప। మంత్రరూప! మహిత తేజ!
మన్మథ గర్వాపహరణ! ।మం।

చర। సహస్ర శీర్షా! సహస్ర సారసదళలోచన! పద
సహస్ర సర్వాంతరాత్మ! సర్వేశ సువర్ణదివ్య ।మం।

చర। లోవెలిసంతటను జగతి లో పూర్ణుడవై వెలుంగు
దేవ! చంద్రమౌళి! నిగమ భావిత లీలా విశేష! ।మం।

చర। రామచంద్రపూజిత! భ్రమ రాంబాయుత శ్రీశైల
ధామ! మల్లికార్జునవిభు రాధాకృష్ణవినుత! దివ్య ।మం।

శ్రీ వెలయు భ్రమరాంబతో సిద్ధసాధ్య
గరుడ గంధర్వ యక్ష కిన్నరులుఁగొలువ
దనరు నీ కిదేఁ జేతుఁ బ్రదక్షిణమ్ము
సహజకవి హృన్నివాస! శ్రీశైలవాస!

అఠాణా రాగము — ఆదితాళము

పల్లవి। శ్రీగిరీశ! నిజభక్తిఁ బ్రదక్షిణముఁ
జేతు మనారతము దయఁగని యేలుకొనుము మము ॥శ్రీ॥

అ. ప। రాగరహిత! నిఖిలాగమ పూజిత!
యోగి హృదయాలోలా! శ్రితభక్తజన పరిపాల! ॥శ్రీ॥

చర॥ సురగరుడోరగ సిద్ధ సాధ్యకి
న్నర గంధర్వ విద్యాధర యక్షకిం
పో॥ పురుషముఖ్యు, లనవరతముఁ గొలువఁగ
వరలెడు శ్రీ భ్రమ రాంబా హృదయాంబుజవిలోల! ॥శ్రీ॥

చర॥ ఎన్ని జన్మములఁ జేసినఫలమో?
నిన్నుఁగంటి మా పన్నుల మంటిమి
పో॥ సన్నుతాంగ! నమస్కరింతుమిక
మన్నింపగదయ్యా! రాధాకృష్ణ వినుత పద! ॥శ్రీ గిరీశ॥

శ్రీ రాగము

పల్లవి॥ శ్రీ గిరీశ! ప్రదక్షిణ నతులివేఁగొనుమా ॥శ్రీగిరీశ॥

అ. ప॥ యోగిహృదయ విహార!
నాగహార! జగదాధార! ॥శ్రీ గిరీశ॥

చర॥ సుర గరుడ గంధర్వ విద్యా
ధర సిద్ధ సాధ్య కిన్నర కిం
పురుష ముఖ్యార్చిత విమలపద
సరసిరుహా! భ్రమరాంబికేశ్వర! ॥శ్రీ॥

చర॥ ఎన్ని జన్మల సుకృతమో గద
నిన్నుఁగంటిమి మన్నింపఁగదె
సన్నుతాంగ! భవన్మహాత్మ్యము
నెన్న మాతరమా నె దయఁగని ॥శ్రీ॥

చర॥ దాస రాధాకృష్ణ హృదయ ని
వాస! కలుష వినాశ! సతతము
శ్రీసనాతన భాగవత భ
క్తసమాజ సభ్యుల నేలుకొనుము ॥శ్రీ॥

సురటి రాగము (మంగళహారతి)

పల్లవి॥ పతికి హారతీరే? గౌరీ, పతికి హారతీరే

అ.పల్లవి॥ పతి కఖిలలోక పతికి నిగమతతి
నుతికి దేవగణ పతికి సదా పశు ॥పతికి॥ హారతీరే!

చర॥ పదారబ్దములఁ బ్రాయ మొసఁగమును
పరేతపతి తన పాశమును వేయు
పదాలనుపట్టి ప్రార్థించు బాల
భక్తుఁ జిరంజీవిఁ జేయు ప్రమథగణ ॥పతికి॥

చర॥ దురాత్ముఁడౌ దశకంఠుఁడు పనిఁగొని
సరాసరిగ రజతగిరికిఁజనియో
పురారి ! నీ సతిని నాకొసఁగుమన
నిరాకరింపక నొసగుభవానీ ॥పతి॥

చర॥ శ్రీ మీరఁగ శ్రీశైల శిఖరమున
శ్రీ మద్భ్రమరాంబా హృదయకమల
ధాముఁడై వెలయు "మల్లికార్జున
స్వామి" రామకృష్ణ సన్నుతుఁడుమా ॥పతి॥

కానడరాగము — త్రిశ్రగతి తాళము

పల్లవి॥ అభవ! అవధరింపుమీ హాటకసింహాసనమిదే ॥అభ॥

అ.ప.వి॥ ఉభయ పార్శ్వముల సురటుల
నొప్పుగఁగైకొని వీచెద ॥మ॥

చర॥ వెండిబెత్తములఁగొని యీ
నిండుసభకు నీవురా ముం
దుండి పరాకులుఁ దెల్పుచు
నుండిరి భృత్యులు నటునిటు ॥అభ॥

చర॥ సురచిరమౌవీణెలఁదమ
కరములఁగొని నారదతుం
బురులు గానమున్ జలుపఁగ
సురకాంతలు నాడుచుండి ॥అభ॥

చర॥ పన్నగభూషణ! మిము తమ కన్నులారఁగాంచి ప్రజలు
సన్నుతింపఁ వచ్చిరా! పన్నరక్ష! బద్ధదీక్ష! ॥అభవ॥

చర॥ శ్రీశైలసుధామ ! మిమ్ము
చిత్తమందు నమ్మికొలుచు
భూసురరాధాకృష్ణ సు
పూజిత మృదుపదసరసిజ ! ॥అ॥

## పరాకులు

శ్రీ మదఖిలలోకాశ్చర్యకర దుష్టజన
భయంకరవికటాట్టహాసా ॥బహుపరాక్॥

2. సకలలోకాశ్చర్యకర దుష్కార్యహరణ తత్పరా ॥బ ప॥

3. శ్రీ శీతాచలకుమారీసహిత
రజతాచల శిఖరాగ్రవిహారా ! ॥బ ప॥

4. భక్తజన మానసాంభోజ భ్రమరా ! ॥బ ప॥

5. సదానిజదాస విశదహృదయ
సరసిజ నివాసకృత్తివాసా! ॥బ ప॥

6. నిరంతర హరిహరచరణ
సరసిజ సేవాపరాయణ శ్రీ సనా
తన భాగవత భక్తజన శేగీయమాన
పవిత్రచరిత్రా ! ॥బ ప॥

7. శ్రీ శ్రీశైల విహారభ్రమరాంబాసమేత
శ్రీమల్లికార్జునస్వామిన్ మహాప్రభూ ! ॥బ॥

శ్రీ శివాభ్యాం నమః

# శ్రీ సదాశివ ఏకాంతసేవ

భక్త చాతక సందోహ భవ్య దివ్య పయోముచౌ
లోకైక పితరౌ వందే ప్రాంచౌ జాయాపతీ శివౌ

సీ. శ్రీమద్విధాత సుత్రామ ముఖ్యామర
శ్రేణి ప్రార్థింప రక్షింపనెంచి
ప్రమథాది నిజబృంద పరివేష్టితుండౌచు
నవని శ్రీశైలమం దవతరించి
భక్తవర్గముఁ బరిపాలింప "మల్లికా
ర్జునుఁ"డన్న మేల్ నామమును ధరించి
సాధుజనమ్ముల భాధించు దైత్యాళి
సత్వరమ్ముగ నని సంహరించి

కీర్తికాంతను వరియించి, యార్తిఁబాపి
శ్రితజనులఁ బ్రోవఁ బట్టాభిషేకమంది,
కొలువు చాలించి భ్రమరాంబఁగూడి శివుఁడు
వచ్చె నగరికి శయనింప ముచ్చటలర.

కీర్తన (1) శహానరాగము — ఖండగతి తాళము

పల్లవి॥ పవళింపవేంచేసెఁ బన్నగాభరణుండు
పడతులారా! చూడరే ॥ప॥

అ.ప.వి॥ కవకూడి సురసతులు గానమ్ముసేయ విని
కరుణాంతరంగుఁ డుమాకాంతతో నేడిటకు ॥పవ॥

చర॥ భక్తులెల్లరుఁ జేరి బహుప్రకారులుఁ దెల్పినా
శక్తి ప్రమథులు నెల్ల సేవింపఁగడుభక్తి

హె॥ రక్తి నారదమౌని రాగాలాపనసేయ
ముక్తికాంత ప్రదుఁడు మొనసి ముసిముసి నగుచు ॥పవ॥

చర॥ నేమమున నాశ్రితులు వేమారు వినుతింప
కామితమ్ములు తీర్చ గౌరీసమేతుఁడై

హె॥ సోమశేఖరుఁడు కడు సొగసుమీరఁగ నేడు
రామకృష్ణుఁడు వేడ ప్రేమసంభరితుఁడై ॥పవ॥

సీ. వైఢూర్యఖచిత శిల్పప్రభా సుమమాల్యా
లోల విస్తృతము ద్వారాల సొంపు
ద్వారాంతరమున శోభలఁ దీర్చు సురరాజ
మణి విరాజిత కుట్టిమస్థలమ్ము
స్థల మధ్యభాగ రత్నప్రభాంచిత దివ్య
రంగవల్లికల వర్ణంబు లింపు
రంగవల్లికలతో రంజిల్లు శయనమం
దిరదేశదీప దీధితుల పెంపు

2 సుర వారతరుణులు సురటులవీచుచు
పరమభక్తిని లాలి బాడ నాలింపుచు |శయ|

3 స్థిరముగఁ శ్రీశైలగిరిపైన వెలసిన
వరద! శ్రీ మల్లీశ శరణు "రామకృష్ణా"ర్చిత |శయ|

కీర్తన (4) కేదారగౌళరాగం — త్రిశ్రగతి

ప| పవ్వళింపుమమ్మా! పార్వతి! పతితోడఁగూడి |పవ్వ|

అ. ప| పవ్వళింపుమమ్మా! నీవు పరమసంతోష మొప్పఁగ
ధవునిఁగూడి సుమభరిత ప్రవిమలమౌతల్పమందు |పవ్వ|

1 చ| అమ్మా! జాము ప్రొద్దుపోయెనే మిము విడచిపోగ
నమ్మా! పదములాడకుండెనే

హె| ఇమ్మహి పూర్వజన్మార్జి తమ్మనఁగఁ జెలంగెడు పు
ణ్యమ్మున లభియించెమాకి హమ్మున నీ సేవయింక |పవ్వ|

2 ఆదిశక్తి వీవుఁగాదటే నీ పదాశ్రితుల
కేదిలోప మాత్మనమ్మితే

హె| వేదమాతవీవుఁగాదె ఖేదరహితుఁడైన పతిని
మోదమొప్పఁగలసితీవు రామకృష్ణార్చితపద |పవ్వ|

ఉ|| బద్ధకరమ్ములొప్పఁగడు భక్తిమెయిన్ దలలొగ్గి, చిత్తసం
శుద్ధిగ మానముద్ర పరిశోభిత సార్ధనిమీల నేత్రులై,
యిద్ధచరిత్రు నీకు భజియింపఁగ సర్వత కల్గువారు సం
సిద్ధులుకందు లెం డికను శీఘ్రమె భక్తసమాజ సభ్యులున్||

సీ. ఈరీతి నియతిచేకూర నిల్చి సభక్తి
హాయిగా గానమ్ము సేయవలయు
స్వరరాగ శ్రుతితాళ భావవిస్ఫూర్తిపై
గూడి జంటలు జోలఁబాడవలయు
పదిలమ్ముగను మహోముద మొప్పఁ గరమర్థి
వింజామరలఁ బట్టి వీఁచవలయు
పరిమళంబైన యత్తరుఁ బూలుఁ బన్నీరు
కొల్లఁగాఁ బాన్పుపైఁ జల్లవలయు

సాచి కేలంది డోలిక నూచవలయు
సర్వమా నుపచారముల్ సలుపవలయు
నీవిధమ్మున నేకాంతసేవఁ జేయు
భక్త సంఘమ్ము శ్రీగిరిస్వామి హితులు

కీర్తన (౨) సురటిరాగము — ఆదితాళము

పల్లవి॥ సురటిఁ జేఁబూని సేవఁజేసెదను
సుందరేశ! యీశ! ॥సు॥

అ. ప॥ పరమపురుష! శ్రీ గిరినిలయా నను
కరుణఁజూడు హిమగిరిజావర! హర! ॥సురటి॥

చ॥ జగతిలోన జన్మ సార్థకముగా
జపతపమ్ములను జేయనైతిగా
సుగతిఁ గనఁగ నీదునామ మహిమల
సూరిజనులు పల్క విననైతిగా

మి|త్రా। సొగసైన సుగంధపుఁ బూలఁ బూజ
సలుపనైతి భుజగహార నన్నే
పగిదినే లెదవో పామరుడనీదు
పాలఁబడితి శ్రీరామకృష్ణ సన్నుత ॥సు॥

కీర్తన (6) సురటీరాగము — ఆదితాళము

పల్లవి॥ వింజామరమది రంజిలఁ జేకొని
వేడ్కఁ సేవింతునురా త్రిపురహార ! ॥వింజా॥

అ. ప॥ కుంజరదమనా ! గూఢపాత్కాంకణా
రంజిత శుభసదనా ! భక్తావనా ! ॥వింజా॥

చ॥ కడుదుర్లభమగు మానవజన్మముఁ
గలుగ విలువఁ దెలియకను నిరతమే॥

హే॥ అడియాసచే జాయాపుత్రజీవ
నార్థ ముదరపోషణకు కాలమున్॥

మి|త్రా। గడపినాడ నేరమెంచకికనా
కలుషములహరించి కృపఁగాంచనీ
యడుగులను పట్టినాడ నేలుకొను
మాశ్రితరాధాకృష్ణవినుత మృదుపద ।వి।

సీ. అఖిలజీవులకు నాహ్లాదమ్ము సంధిల్ల
హాలాహలము కంఠమందె నిలిపి
మూడులోకమ్ములన్ మోహాంబునిధిముంచు
నలరతీశ్వరుని ఫాలాగ్నిఁగాల్చి

సపరివారమ్ముగాఁ ద్రిపురాసురలఁగూల్చి
జగములందున శాంతిసంతరించి
దక్షాధ్వరధ్వంస దక్షుండునౌ వీర
భద్రు సృష్టించి సంభరమునంది

గట్టురాపట్టిఁ జేపట్టి గారవించి
ప్రేమసందిటఁగొని వలపించుసామి!
జాము జరిగెను రేయి సుధాముఁడరిగె
సొంపుమీరఁగ నిక పవళింపుమయ్య!

సీ. శ్రీ మీర భ్రమరాంబఁ జేరి క్రీడలొనర్చి
ముదమందు విశ్వేశ! నిదురఁబోవె!
సురవైరులనుపట్టి దురమందుఁబరిమార్చు
నీలకంఠేశ్వర నిదురఁబోవె!
పడతియై హరినిన్ను భ్రమఁబెట్ట నందందు
వెదకి యలసినసామి నిదురఁబోవె!
మునిబాలు నిజపాశమునఁ జుట్టుకాలునిన్
మదమడంచినదేవ! నిదురఁబోవె!

మోదమొప్పఁబూ పాన్పుపై ముదితఁగూడి
సదయహృదయ మహాదేవ! నిదురఁబోవె!
నిరుపమానంద నిజరూప! నిదురఁబోవె!
నిదురఁబోవె! శ్రీశైలేశ! నిదురఁబోవె!

కీర్తన (7) నవరోజు రాగము — ఖండచాపు తాళము

పల్లవి॥ జోజో భుజగభూష ! జో భక్తపోష !
జోజో మధురభాష ! జో మహానివేషా ! ॥జో-జో॥

అ.ప.వి॥ జోజో ధవళగాత్ర ! జో సుధానేత్రా !
జోజో మునిస్తోత్ర ! జో సచ్చరిత్ర ! ॥జో-జో॥

చర॥ శ్రీశైల శిఖరమున చిత్తమలరఁగను
భాసిల్లు మాయమ్మ ! భ్రమరాంబతోను
దోసము హరించి భక్తులను కావఁగను
వాసిఁగాను మల్లీశ ! పవళింపు యికను ॥జో-జో॥

చర। రంగైన నవరత్న రాజి మెఱయుఁగను
బంగారు గొలుసులఁ జెలంగు డోలికను
శృంగారముఁగను భాసిల్లు కరములను
అంగనామణులూప నానందముగను ।జో-జో।

చరణ। పరమ పావనమైన పాతాళగంగ
నిరతమ్ము నినుఁజుట్టి గిరిదరిఁజెలంగ
కరుణఁజూతువు భక్త వరుల శివలింగ !
గురుకృపను కనుఁగొమ్ము గోరాత్తురంగ ! ।జో-జో।

చరణ। అకలంక మగుచుఁ జెన్నలరు నీ మాట
ప్రకటింపఁదరమొ, యది భక్తులకు కోట
సకల మీవనుభవ చ్ఛక్తి భువిఁజాట
తికమకలు లేకఁ గీర్తింతునీపూట ।జో-జో।

చరణ। నియతి సేవింతునిక నిను కృపాకలిత!
నయముగాఁజూడు మానంద సంభరిత!
కయి మోడ్పు నిద్రింపఁ గదె సతీసహిత!
దయ నేలుమయ్యా! రాధాకృష్ణవినుత! ।జో-జో।

కీర్తన (8) మధ్యమావతీరాగము — అటతాళము

పల్లవి। నిదురపోదమ్మా నీలలోహితుఁడు ।నిదు।

అ.పవి। నిదురపోదమ్మా! మా నీలలోహితుఁడుఁదా
నిదురఁబుత్తామంటె బెదరిబెదరిచూచు ।నిదు।

చరణ। పరమభక్తిచేభూరి వరములుకొని భస్మా
సురుఁడు పరీక్షింపఁ గరముఁజూపెనో? యేమో? ।నిదు।

చరణ। దర్పముతోడ నా దశకంఠుఁడుఁదన
నేర్పున రజతాద్రి నెత్తవచ్చెనో? యేమో? ।నిదు।

చరణ। కాలపాశముచే యే బాలుఁడు భీతిల్లి
గోలఁబెట్టినట్టు లీలఁదోచెనో? యేమో? ।నిదు।

చరణ। భూతనాథునకే విభూతివనిచేయు, సం
గీత లోలుఁడు రామకృష్ణ సన్నుతుఁడింక ।నిదు।

## లాలిపాట

కీర్తన (9) ఆనందభైరవి — ఆదితాళము

ప। లాలి శ్రీశైలవాసా! శ్రీకంఠ! లాలి భ్రమరాంబికేశ!
లాలి లోకేశ్వరేశ! నిదురఁబో లాలి శ్రీవ్యోమకేశ! ।లాలి।

1 చ। వారిజాసనుఁడాదిగా సురవరులు
కోరినిన్ భజియింపఁగా
భూరి సత్కృపనేలఁగఁ దగిన ఓం
కారవాచ్యుఁడ వీవెగా ॥లాలి॥

2 ప్రమథు లుయ్యాలవెంట కేలంటి
పాటఁ బాడుచును వెంట
ప్రమదమున నోరకంటఁ
గనుగొనవె వారినో నీలకంఠా! ॥లాలి॥

3 స్వరరాగ శ్రుతులొప్పఁగా।గంధర్వ
వరులు గానము సేయఁగాఁ
హారనిన్నుఁ గొనియాడఁగ భృంగిరిటి
వరభక్తి నాటాడఁగా ।లాలి।

4 ధరఁ బ్రోవఁగా నినువినా దైవమె
వ్వరు లేరనేఁ గన్గొన
తరమె నీమహిమనుకన
భక్త రాధాకృష్ణ వినుతచరణా! ।లాలి।

కీర్తన (10) నవరోజు రాగము — ఖండగతి తాళము

ప। లాలి సుగుణకదంబ! లాలి జగదంబా!
లాలి శివకామాంబ! లాలి భ్రమరాంబా! ।లాలి।

చ। అండపిండాండ బ్రహ్మాండములయందు
నిండి వెలుఁగొందెదు నఖండేశ్వరీ! నీ

నిండు ప్రేమను రేఁ లుకొండ వీఁవనుచు
చండీశ్వరీ నీను నండఁ జేరితిని ॥లాలి॥

2 లోకమున జీవులవి లోకించి కృపతో
నాకలిని తీర్చి ప్రియమందనీ యొడిలోఁ
ప్రాకటమ్ముగఁ బాదిపి జోకొట్టి కేయి
వేకువను లేపి సంప్రీతిగూర్చెదవు ॥లాలి॥

3 వామదేవుని దేహ వామభాగమున
ప్రేమఁ జెన్నొందిభువి వినుతిఁ గాంచితివి
నేమ మొప్పంగఁ గొలుచు రామకృష్ణునకు
కామితార్థము లొసఁగి కాపాడుతల్లి ॥లాలి॥

కీర్తన (11) శ్రీరాగము — ఆటతాళము

పల్లవి॥ పవళించెనమ్మా పరమేశ్వరుడు ॥పవ॥

అ. ప॥ పవళించినాడమ్మ పట్టుపాన్పుమీద
భవుఁడు సంతసమొప్ప భ్రమరాంబతోఁ గూడి ॥పవ॥

1 చ॥ నెలవంక శిరమున లలితమై విలసిల్ల
వలపించి మురిపించి వాత్సల్యమునఁ గాంచి ॥పవ॥

2 ధారుణి శ్రీశైలధాముఁడౌచు వెలసి
కూరిమితో రాధాకృష్ణు నేలొ ప్రనుతంప్రి ॥పవ॥

★

శ్రీరస్తు.

అమ్భోజాసన ముఖ్యనిర్జర గణైస్సంసేవ్యమానస్సదా
వేదాన్త ప్రతిపాదక స్త్రిగుణవాన్ రజ్గశ్వృషేన్ద్రధ్వజః
బాలేన్దు ప్రతిభావిరాజిత జటాజూటః కృపాసాగర
శ్రీశైలాధిపతి స్తనోతుజగతాం భద్రాణ్యమాసజ్గతః. 1

ఉద్యద్భక్తిరస ప్రపూర్ణహృదయైర్వృన్దారు బృన్దారకై
స్సానన్దంవిహిత ప్రణామ వితతేస్స్వీకారమోదాత్మకః
భ్రూభఙ్గ ప్రకరాభిభూషితముఖామ్భోజ స్ఫురత్తారక
శ్రీశైలాధిపతి స్తనోతు జగతాం భద్రాణ్యమాసజ్గతః. 2

సత్యాలమ్బన వాక్సుధామధుర తామాసాద్యభక్తప్రియో
భూత్యాశశ్వదశేష వేషవిభవై ర్భ్యాభారముద్ధూళయన్
ఆకల్పీకృత భోగిభోగవిలసద్రత్న ప్రభాభూషిత
శ్రీశైలాధిపతి స్తనోతు జగతాం భద్రాణ్యమాసజ్గతః. 3

యోఽభూదష్టభిదస్సమస్త భువనవ్యాపారసిద్ధ్యైక్రమా
ద్యస్స్రగ్రేశతులాసనో మురరిపుస్థిత్యాంలయే ధూర్జటిః
యోఽష్టైశ్వర్యవిధాయకస్స భగవానిత్యాగమాన్తైస్స్తుత
శ్రీశైలాధిపతి స్తనోతు జగతాం భద్రాణ్యమాసజ్గతః 4

మాతంగాస్య మయూరవాహన లసత్పార్శ్వః ప్రభావాఞ్చితః
భృఙ్గీశాది సమస్తపార్షదవరైస్సంస్తూయమాన ప్రథః
దేవస్సూర్య సుధాకరాగ్ని నయనః పఞ్చాత్రధారీ శివః
శ్రీశైలాధిపతి స్తనోతు జగతాం భద్రాణ్యమాసజ్గతః. 5

శివాస్త్రంత్వురికాస్త్రంచ తథాపాశుపతాస్త్రకమ్
వ్యోమాస్త్రమన్య ఘోరాస్త్రం పఞ్చాస్త్రాణివిదుర్బుధాః
షడక్షరం శివాస్త్రం స్యాత్త్సురికాత్వష్టవర్ణకమ్
పంచార్ణంస్యాత్పాశుపతం వ్యోమాస్త్రంతు సవార్ణకమ్
చత్వారింశదఘోరాస్త్రమస్త్రాణాంస్యుశ్చ వర్ణకాః
(ఇతిశైవాఽఽగమసారే)

కీర్తన (12) చక్రవాకము — ఆదితాళము

పల్లవి। హారతిదేఁగొనుమా! అంబా! కర్పూర ।హారతిదే।

అ. ప। హారతిదేఁగొనుమా! యమ్మ! భవానీ
వారిజభవాది వందితమృదువద! ।హారతి।

చరణ। నీదగు మృదుపద నీరజములమది
పాదుఁగొలిపి సం భావింతునుసదా

హే। మోదమలర నన్నాదుకొమ్మికను
సాధుజనహృదయ సంచారిణి! కర్పూర ।హారతి।

2 లలిత కస్తూరి తిలకమునుదుటను
తళుకు తళుకుమని వితసిలుచుండఁగా

హే। మొలక చిరునగవు లొలుకసతము కిల
కిలలాడురాధా కృష్ణాఖ్యని కర్పూర ।హారతి।

కీర్తన (13) జయంతశ్రీరాగము — ఆదితాళము

పల్లవి। అలజడి సేయకుఁడి చెలులారా ।అలజడి।

అ. ప॥ అలజడి సేయకుఁ డఖిలేశ్వరుఁడు
లలనతో క్రీడా కలితుడై యుండె ।నలజడి।

1 చరణ॥ నెమ్మదిగాకడు కమ్మనిపాటల
నిమ్ముగఁబాడ సు ఖమ్ముగ నిదురించు ।నలజడి।

2 మనమానందముఁ గొనఁగ సుషుప్తిలోఁ
దనరుచుండె, రా ధాకృష్ణునితోఁడదె ।నలజడి।

కీర్తన (14) మోహనరాగము — అటతాళము

ప. హెచ్చరికగ నుండుడీ దిక్పతులారా
హెచ్చరికగనుండుడీ

అ. ప॥ హెచ్చరికై యుండుఁ డెలమిమల్లీశుఁడుఁదా
నచ్చిన సతియౌభ్రమ రాంబతో శయనించె ।హె।

1 చ॥ భక్తవర్యులు లాలిఁ బాడనాలించి యా
సక్తుఁడై శశిధరుఁడు శయ్యపై నిదురించె ।హె।

2 సద్దుసేయక మీరఁలొద్దిక శివునిపై
బుద్ధికల్గిబహు శ్రద్ధగ మేల్కాంచి ।హె।

3 నేమముతోడ శ్రీ రామకృష్ణునినేలు
స్వామియౌ శ్రీశైలధాముఁడు నిదురించె ।హె।

★

# అష్టదిక్పాలకప్రార్థన

కీర్తన (15) యదుకుల కాంభోజిరాగము — చాపుతాళము

పల్లవి। ప్రాగ్దిక్కు పాలించు యింద్రా! గౌరీశ్వరులు నిద్రించిరి
మేలుకాంచి కాపుండవలెరా! ఓఓ యింద్రదేవా!
మేలుకాంచి, కాపుండవలెరా!

2 అగ్నేయ దిక్పాలా! అగ్నీ!
గౌరీశ్వరులు, నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా!
ఓఓ అగ్నిదేవా! ।మేలు కాంచి।

3 యామ్యదిక్పాలా! సమవర్తీ!
గౌరీశ్వరులు, నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా!
ఓఓ సమవర్తీ! ।మేలు కాంచి।

4 నిరృతీదిక్పాలా! నైరృతీ!
గౌరీశ్వరులు, నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా!
ఓఓ నిరృతీదేవా! ।మేలు కాంచి।

5 వారుణ దిక్పాలా! వరుణా!
గౌరీశ్వరులు, నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా!
ఓఓ వరుణదేవా! మేలు కాంచి।

11 అవాంతర దిక్పాలా ! అవాంతర !
గౌరీశ్వరులు, నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా !
ఓహో యవాంతర దేవా ! ॥మేలు కాంచి॥

12 సర్వ దిక్పాలా ! సర్వదేవా !
గౌరీశ్వరులు నిదురించిరి
మేలుకాంచి, కాపుండవలెరా !
ఓహో సర్వదేవా ! ॥మేలు కాంచి॥

కీర్తన (16) రీతిగౌళరాగము — అటతాళము

పల్లవి॥ సెలవా ! మాకు సెలవా ! శ్రీశైలనిలయ ! ॥సెలవా॥
అ.ప.వి॥ సెలవా, మాకింకనా శ్రితజనమందారా !
జలజాసనాద్యమర సన్నుత మృదుపాద ! ॥సెలవా॥
చర॥ రంగైన చిత్సభను పొంగి నాట్యము సేయు
గంగాధర ! నాగలింగ ! కరుణాంతరంగ ! ॥సెలవా॥
చర॥ అంబర కేశ ! రజతా చలవాస ! భ్రమ
రాంబా మనోహర ! రామకృష్ణవినుత ॥సెలవా॥

కీర్తన (17) మోహన రాగము — అటతాళము

పల్లవి॥ పోదుమమ్మా యింక్లకు ప్రొద్దుటలేచి
అ ప.వి॥ మోదమలరగ పత్తమ్ము పురవాసుజూడ ॥పోదు॥

చర॥ ప్రొద్దుపోయెనింక సద్దుసేయక రేయి
బుద్ధి శ్రీశైలేశు వద్దనుంచి మనమికఁ ॥బోదు॥

చర॥ సుందరేశ్వరుఁడు, సుషుప్తిని చెందెను
సందడిలేక మన మందరమును వేగఁ ॥బోదు॥

చర॥ లోకాంతరంగుఁడు మాకాంతతోఁ గూడి
యేకాంతముగనుండ నేకశయ్యనింకఁ ॥బోదు॥

చర॥ ప్రేమతో భక్తులు సామగానము సేయ
రామకృష్ణ నుతుఁడో రాణ్మౌళి నిదురించెఁ ॥బోదు॥

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియంతేఽహర్నిశం మయా
దాసోయ మితిమాంమత్వా క్షమస్వ పరమేశ్వర !

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతామ్
న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకాస్స మస్తాస్సుఖినో భవంతు

శ్లో॥ కాలేవర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః.

శ్లో॥ అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః
అధనా స్సధనాస్సంతు జీవంతు శరదాం శతమ్।

శ్లో॥ కాయే నవాచా మనసేంద్రి యైర్వా
బుధ్యాత్మనావా ! ప్రకృతే స్వభావాత్
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి.

అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృతోర్మా అమృతంగమయ
హరిః ఓమ్‌తత్ సత్.

పరమేశ్వరార్పణమస్తు
ధర్మస్య విజయోఽస్తు
అధర్మస్య నాశోఽస్తు
ప్రాణిషు సద్భావనాఽస్తు

★

శ్రీ సదాశివ ఏకాంతసేవ సంపూర్ణము.

కల్యాణీ ప్రెస్, తెనాలి.